# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 22, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు




## పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు




2లో...

# గద్దెపై కొలువుదీరిన సారలమ్మ

- భక్తి శ్రద్ధలతో అమ్మవారిని గద్దెకు చేర్చిన కోయ పూజారులు
- నేడు గద్దెపైకి రానున్న సమ్మక్క
- మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు







**ముత్తారం, ప్రభాతవార్త:** ప్రతి రెండేళ్ల కోసారి జరిగే సమ్మక్క సారలమ్మ వన దేవతల జాతరలో భాగంగా ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందరెల్లి, మైదంబండ, ఓడేడు పంచాయతీ పరిధి పూరేడుగట్టు ప్రాంతాల్లో జాతర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం కోయ పూజారులు వనంలో సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

2 లో..

## సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్లు వేయండి

- ఈ ఏడాది వెయ్యి మందికి సింగరేణిలో కారుణ్య నియామకాలు
- కొత్తగూడెంలో 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధం చేయండి
- సింగరేణి సిఅండ్ఎండికి డిప్యూటీ సిఎం భట్టి ఆదేశాలు
- సింగరేణి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష



2లో...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో ఖాళీగా ఉన్న 317 డైరెక్టర్ రిక్రూట్‌మెంట్ పోస్టులను, అలాగే 168 ఇంటర్నల్ రిక్రూట్‌మెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేసేందుకు వీలుగా నోటిఫికేషన్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్‌ను ఆదేశించారు.

## జమ్మికుంట రాజకీయాలలో .. రక్తపు మరకలు

- ప్రభుత్వ భూములపై... నేతలు, అధికారుల డేగ కన్ను
- 100 కోట్ల భూములు ఇప్పటికే అమ్ముకున్నారు
- ఇక్కడ బ్రతికి చెడ్డది ప్రజలు.. బాగుపడ్డది నాయకులు, అధికారులు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఈ భూమిపై రాజులు పోయారు.. రాజ్యాలు పోయాయి. ఇది జగమెరిగిన సత్యమైన.. ఇప్పుడు ప్రజాస్వామ్య ముసుగులో అందినకాడికి దండుకుంటున్నది.




2 లో..

# గద్దెపై కొలువుదీరిన సారలమ్మ

మొదటి పేజి తురువాయి..

అనంతరం పూనకాలు, డప్పు చప్పుళ్ల నడుమ సారలమ్మకు వేల సంఖ్యలో భక్తుల నడుమ గద్దెకు చేర్చారు. సారలమ్మ గద్దెకు చేరడంతో ముత్తారం మండలం నుంచే కాకుండా చుట్టూ పక్కల ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చి సారలమ్మను దర్శించుకున్నారు. సారలమ్మ గద్దెకు చేరడం జాతర ప్రాంగణాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి పోలీసు బందోబస్తును చేపట్టారు. సారలమ్మ, పెడిద్ద రాజులు గద్దెకు బుధవారం చేరగా, గురువారం సమ్మక్కను గద్దెకు చేర్చనున్నారు. అనంతరం ఈ నెల 24న అమ్మవార్లు జనం తిరిగి వనంలోకి ప్రవేశిస్తారు. ఈ రెండు రోజుల పాటు జాతర ప్రాంగణాలు భక్తులతో కిక్కిరిసిపోయే అవకాశం ఉంది.

# గద్దెకు చేరుకున్న వన దేవతలు

**- కోల్‌బెల్ట్ సమ్మక్కలను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు**

**- కార్మికులను, ప్రజలను సల్లంగజూడమని కోరుకున్న ఎమ్మెల్యే, నగర మేయర్**

**- వనదేవతల పూజలు చేసి నిలువెత్తు బంగారం సమర్పించుకున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్**





**గోదావరిఖని, ప్రభాతవార్త:** జనగామ-గంగానగర్ గోదావరి నది తీరం ఒడ్డున వెలిసిన సమ్మక్క సారలమ్మ వనదేవతలను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ దంపతులు బుధవారం దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. దాదాపు మూడున్నర దశాబ్దాలుగా గోదావరి నది ఒడ్డున కొనసాగుతున్న ఈ జాతరను కోల్‌బెల్ట్ సమ్మక్క సారలమ్మ జాతర అని కూడాఅంటారు. రామగుండం-శ్రీరాంపూర్, బెల్లంపల్లి తదితర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు సమ్మక్క-సారలమ్మ జాతరలో పాల్గొంటారు. అందుకే ఇది కోల్‌బెల్ట్ ఏరియా సమ్మక్క జాతరగా పేరు వచ్చింది. ఈ జాతర బుధవారం సాయంత్రం సారలమ్మ గద్దెలకు వస్తుంది. తర్వాత రోజు గురువారం నాడు సమ్మక్క తల్లి గద్దెలకు వస్తుంది. శుక్రవారం భక్తులు దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకుంటారు. శనివారం సమ్మక్క సారలమ్మలు వన ప్రవేశం చేస్తారు. ఈ నాలుగు రోజుల పాటు జరిగే జాతరకు పూర్తిగా ఆదివాసులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీసమేతంగా సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొని, పూజలో పాల్గొని జాతర ప్రారంభించారు. అమ్మవార్లను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకొని నిలువెత్తు బుట్ట బంగారం అమ్మవారికి సమర్పించిన అనంతరం వనదేవతలను మొక్కుకొని దర్శనార్థం వచ్చే భక్తులు ముఖ్యంగా సింగరేణి కార్మికులు ఆయురారోగ్యాలతోపాటు సుఖ సంతోషాలు ప్రసాదించండి వారి పిల్ల పాపల్ని చల్లంగా చూడు తల్లి అని వనదేవతలకు మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు, కమిటీ వారిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నానని, భక్తులకు ఏవైనా ఆటంకాలు ఎదురైతే నా దృష్టికి తీసుకు రండని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దంపతులతోపాటు రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, దీటి బాలరాజు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్‌లతోపాటు పలువురు కార్పొరేటర్లు, జాతర కమిటీ చైర్మన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, పలు విభాగాల పాల్గొన్నారు. అలాగే గోదావరిఖని ఎసిపి మడత రమేష్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు, టూటౌన్ సిఐ ప్రసాద రావుల నాయకత్వంలో వందల సంఖ్యలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జమ్మికుంట రాజకీయాలలో.. రక్తపు మరకలు

మొదటి పేజి తురువాయి..



ఇక్కడి నాయకులు, ప్రభుత్వ అధికారులు... నాటి నుండి నేటి వరకు భూమిని నమ్ముకుని.. ఆ మట్టిని పిసుక్కుని బ్రతుకుతున్న ఈ ప్రాంత అనగారిన బడుగు జీవులు, మన ప్రజలు, నాడు బాగా బ్రతికి చెడినవారే.. ఇప్పుడు ఇక్కడ బాగుపడుతున్నది మాత్రం.. ప్రజాప్రతినిధులు, అధికారులు అంటూ జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మేజర్ గ్రామపంచాయితీ నుండి నగరపంచాయితీగా ఏర్పడిన తర్వాత ఆ తదుపరి మున్సిపాలిటీగా గ్రేడ్ మారుస్తూ.. చుట్టపక్కన ఉన్న కొత్తపల్లి, రామన్నపల్లి, ధర్మారం మూడు గ్రామాలను అప్పటి రాజకీయ పార్టీల నాయకులు ముచ్చటగా సంబరపెట్టి ప్రజలను నమ్మబలికి ఆ గ్రామాల ప్రజలు మొరపెట్టుకున్న వినకుండా 2014లో జమ్మికుంట మున్సిపాలిటిలో విలీనం చేసారు. ఆనాటి ఆ ప్రభుత్వ ఉత్తర్వుల జారీతో ఆ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూములు గ్రామ కంఠం భూములు, శిఖం భూములు, పరంపోగు భూములకు ఆ మూడు గ్రామాల పరిధిలో నాయకులు, అధికారులు కుమ్మక్కై రాయల్టర్‌లుగా అవతారం ఎత్తారు. ఆనాటి నుండి జమ్మికుంట మున్సిపాలిటీలో భూములకు, భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీనితో జిల్లా రెవెన్యూ శాఖ దస్త్రాలతో పాటు ఆర్డివో.. మండల రెవెన్యూ కార్యాలయాల పరిధిలో ప్రభుత్వ భూముల కోసం సూక్ష్మ రంధ్రన్వేషణ చేసిన రాజకీయ పార్టీ నేతలు, అధికారులు సిండికేట్‌గా మారి, భూములను గుర్తించి, సాగు చేసుకుంటున్న పేద కూలీ రైతులను సైతం అది పరంపోగు భూమి అంటూ ప్రభుత్వ భూమి అంటూ నాటి నుండే బెదిరింపులకు గురిచేసి, ఆ భూములు స్వాధీనం చేసుకుని, దస్తావేజులు పుట్టించుకుని, చిన్నపాటి రెకుల షెడ్ నిర్మించి, ఆయా గ్రామ పంచాయితీల పరిధిలో ఇంటి నెంబర్ కేటాయింపు చేసి, ఆ విధంగా అమ్ముకున్న బోగస్ ఇండ్ల నెంబర్‌లు వేసి, వందలాది ఇండ్లు కోట్లాది రూపాయలకు అమ్ముకున్నారు. ఆనాటి నుండి అరణ్యంలో పులి.. మనిషి రక్తానికి అలవాటు పడినట్లు ప్రభుత్వ భూములను కనిపెడుతూ వాటిని ఆక్రమణ చేస్తూ.. దస్తావేజులు పుట్టిస్తూ, అమ్ముకుంటున్న పరంపరలో భాగమే.. మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని రామన్నపల్లిలో జరిగిన మున్సిపల్ కౌన్సిలర్ ఆక్రమించికున్న ప్రభుత్వ భూమిలో బోరు వేస్తుండగా, ప్రశ్నించిన ప్రజలను ఇనుపరాడ్‌తో తలలు పగులగొట్టడంతో జమ్మికుంట రాజకీయాలపై ఒక్కసారిగా రక్తపు మరకలు సభ్య సమజానికి నిలువెత్తు దర్పణంగా కనిపించాయి. ఈ ప్రభుత్వ భూములపై మున్సిపాలిటీ అధికారులు, రెవెన్యూ అధికారులు, జిల్లా లాండ్ రెవెన్యూ అధికారులు 10 సంవత్సరాల క్రితమే స్పందించి ఉంటే... వంద




కోట్లరూపాయల విలువ చేసే సర్కార్ భూములు అటు ప్రభుత్వానికి గానీ, ఇటు పేద ప్రజలకు గానీ నేడు ఉండేవి. అలాంటివి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కొంత మంది ప్రజాప్రతినిధులు, అందులోని ఒక మున్సిపల్ ఉద్యోగి, రియాల్టర్‌గా మారి, తపుడు దృవీకరణ పత్రాలతో.. వంద కోట్ల పై చిలుకు విలువ చేసే సర్కార్ భూములు అన్యాక్రాంతం అయినవి అంటే.. వీరి వెనుక రెవెన్యూ అధికారులు లేరా...? పైస్థాయి అప్పటి ప్రభుత్వ నేతలు లేరా..? ఇప్పుడు ఇన్ని అక్రమాలు జరుగుతున్న ప్రభుత్వ అధికారులు స్పందించారా..? అంటూ ప్రజలు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఒక్క రామన్నపల్లి మున్సిపల్ 3వ వార్డులో 422 సర్వే నెంబర్‌లో 6ఎకరాల 15గుంటల భూమి అన్యాక్రాంతం కాగా, 433 స్మశానవాటిక ఆనుకుని ఉన్న కొట్లాది రూపాయల భూమి అన్యాక్రాంతం జరిగింది. సర్వే నెంబర్ 400-441 వరకు 1956-2014 వరకు జిల్లా ల్యాండ్ రెవెన్యూ శాఖ నాటి దస్తావేజుల ప్రకారంగా నిజా నిర్ధారణ ఈ మూడు గ్రామాల పరిదిలో చేయిస్తే.. దాని వెనుక దాగి ఉన్న గూడు పుటాని మొత్తం బయటకు వస్తదని కొత్తపల్లి, ధర్మారం, రామన్నపల్లి గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో వ్యవసాయ మార్కెట్ ఏరియా, లెదర్ పార్కు ఏరియా, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ సమీపంలోని ప్రభుత్వ భూములపై జిల్లా కలెక్టర్‌చేత నిజా నిర్ధారణ చేయిస్తే.. జమ్మికుంటలో జరుగుతున్న భూ దందా బట్టబయలు అవుతుంది. జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతాలలో జరిగిన భూ దందాలపై భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) పెద్దపల్లి ఏరియా కమిటీ కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ భూ కబ్జా దారులను హెచ్చరిస్తు కొద్ది రోజుల క్రితం లేఖలు విడుదల చేసారంటే.. జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతంలో ఏ మేరకు ప్రభుత్వ భూ అక్రమణలు జరుగుతున్నాయో.. అర్ధమవుతున్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్వచ్ఛందంగా ఆ భూములను వదిలిపెట్టాలని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల పరిధిలోని ప్రజలు వదులుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో బాగా బతికి చెడ్డవారు ప్రజలు కాగా.. బాగుపడ్డది మాత్రం నాయకులు, అధికారులేనని ప్రజలు వాపోతున్నారు.

## సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్లు వేయండి

మొదటి పేజి తురువాయి..



ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉండాలని అన్నారు. పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని అన్నారు. నోటిఫికేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సింగరేణి ఉద్యోగ మేళాలో ఇచ్చిన హామీ మేరకు వారసుల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచే విషయంలో వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. సింగరేణి కార్మికుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఎలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేకుండా చేసుకున్న రూ.కోటి ప్రమాద బీమా అవగాహన ఒప్పందం పురోగతి గురించి ఆరా తీశారు. ప్రమాద భరితమైన బొగ్గు రంగంలో పని చేస్తున్న 43వేల మంది ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించిన వారమవుతామని తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్మించిన 10.5 మెగవాట్ల సోలార్ ప్లాంట్‌ను ఈ నెల 26వ తేదీన ఆవిష్కరణకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన మిగిలిన సోలార్ ప్లాంట్లను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారుల సౌకర్యార్థం హైదరాబాద్‌లో నిర్మించ తలపెట్టిన అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరుపున హాజరై శంకుస్థాపన చేస్తామని అన్నారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సింగరేణిలో ఖాళీగా ఉన్న 317 డైరెక్టర్, 168 ఇంటర్నల్ పోస్టులకు గురువారం నోటిఫికేషన్లను జారీ చేస్తున్నామని ఆ సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం వెల్లడించారు. డిప్యూటీ సిఎంతో భేటీ అనంతరం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. వారసుల వయో పరిమితి 40 ఏళ్లకు పెంచే ప్రతిపాదనలపై అన్ని చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ పర్సనల ఎన్‌వికె శ్రీనివాస్‌ను ఆదేశించారు. కొత్తగూడెం సోలార్ ప్లాంట్‌ప్రారంభం పనులను, అలాగే హైదరాబాద్ అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.

# పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటి పేజి తురువాయి..

**- అన్ని వసతులు కల్పించాలి - విద్యార్థులు ఇబ్బందులు పడొద్దు**

**- ఏ చిన్న పొరపాటు జరగవద్దు - ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరగాలి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాలో మార్చి 18 నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఏ చిన్న పొరపాటు కూడా జరగవద్దని పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం సాయంత్రం పదవ తరగతి కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం సాయంత్రం పదవ తరగతి వార్షిక పరీక్షలపై సిఎస్, డివోలకు శిక్షణ కార్యక్రమంతో పాటు హెచ్‌ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనికి కలెక్టర్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలసి సూచించారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఉంటే ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాస్తారని చెప్పారు. తద్వారా మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. జిల్లాలో 77 పరీక్ష కేంద్రాల్లో 12559 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా పరీక్షలు నిర్వహించాలని, తప్పులు జరిగితే చర్యలు తప్పవని సూచించారు. ఎక్కడా ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు స్నాక్స్ అందించాలని తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తితే సొంత నిర్ణయాలు తీసుకోవద్దని, తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తద్వారా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ వివిధ అంశాలపై మాట్లాడారు. పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్లాలని, నిర్లక్ష్యంగా ఉండవద్దని అధికారులకు సూచించారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సిహెచ్.వివిఎస్ జనార్ధన్‌రావు, సమగ్ర శిశు కోఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి, పరీక్షల సహాయ కమిషనర్ నరసింహస్వామి, కోట లక్ష్మారెడ్డి, జిల్లాలోని ఎంఈఓలు, హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలి

: మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త):*

విద్యార్థులను, ఉపాధ్యాయులకు అయోమయానికి గురిచేస్తున్న అశాస్త్రీయమైన తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలని జీవో 317 ద్వారా స్వంత జిల్లాలకు, కుటుంబాలకు దూరమై నష్టపోయిన బాధిత ఉపాధ్యాయులను సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించి వారిని స్వంత జిల్లాలకు పంపి న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణంలోని పిఆర్‌టియు టిస్ జిల్లా సంఘ భవన్‌లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు నకిరేకల్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కోదాటి రాములు పిఆర్‌టియు టిఎస్ సంఘంలో చేరిన సందర్భంగా సంఘ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగిపోయిన ఉపాధ్యాయులు పదోన్నతులు, బదిలీలు వేసవిసెలవుల్లో



నిర్వహించడానికి, పెండింగ్‌లో ఉన్న బిల్లులను క్లియర్ చేయడానికి కూడా సంఘపక్షాన ప్రాతినిధ్యం చేసినట్లు తెలిపారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కోదాటి రాములు మాట్లాడుతూ పిఆర్‌టియు టిఎస్ వంటి పెద్ద సంఘంలో చేరడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని సంఘం బలోపేతానికి తనవంతు కృషి తప్పక చేస్తానని అన్నారు. పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు డివిఎస్ ఫిణికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాళం నారాయణరెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చామల చంద్రశేఖర్, అంబటి అంజయ్య, బండ రమేష్‌రెడ్డి, యుగంధర్‌చారి, ఎడ్ల బిక్షం, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, రాష్ట్ర బాధ్యులు సిలిగెరెడ్డి రామకృష్ణారెడ్డి, లగిశెట్టి సత్య నారాయణ, బొయినపల్లి రమేష్ బాబు, సోమారపు రాములు, అయిటి పాముల యాదగిరి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తరాల పరమేష్ యాదవ్, గుర్రంపోడ్ మండల అధ్యక్షప్రధాన కార్య దర్శులు మేకల అన్నెపురెడ్డి, నాంపల్లి శ్రవణ్‌కుమార్, నకిరేకల్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కడారు అనిత, కందాల చంద్రారెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, కొసిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మారుపాక నర్సయ్య, వంటల ఆనంద్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ రమేష్

*బీబీనగర్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త*



ఆగ్రామాల్లో జరుగుతున్న నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని బీబీనగర్ ఎస్ఐ రమేష్ అన్నారు. మండలంలోని రహీంఖాన్‌గూడ గ్రామంలోని చౌరస్తాలో మంగళవారం గ్రామ యువకులకు నేర నియంత్రణ పట్ల అవగాహన కల్పించడంతో పాటు గ్రామంలోని యువత గ్రామంలో ఎలాంటి దొంగతనాలు, దోపిడీలు జరుగకుండా పోలీసుల సహకారంతో పహారా తిరుగుతూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామాల్లో ఎవ్వరైనా రాత్రి వేళల్లో కొత్త వ్యక్తులు సంచారాన్ని గమనిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

## మాతృభాష అభివృద్ధికి అందరు పాటుపడాలి

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త):*

మాతృభాషను ప్రతి ఒక్కరు గౌరవించాలని భాష అభివృద్ధి కోసం పాటుపడాలని కవి గాయకుడు అద్దంకి లక్ష్మయ్య అన్నారు. అంతే కాకుండా ప్రతి విద్యార్థి భాషపట్ల అభిమానం కలిగి ఉన్నప్పుడే వారు అన్ని విషయాలలో రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. బుధవారం అంతర్జా తీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో సాహిత్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కవి, గాయకుడు అద్దంకి లక్ష్మయ్య మాట్లాడుతూ భాష అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక భాషలు ఉన్నాయని ఎవరి భాష వారికి



ఇష్టమైనదని, తెలుగు భాష మనకు ఎంతో మధురమైనదో ఇతరుల మాతృభాషలను గౌరవించాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ మునీర్, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అధ్యాపకులు ఎన్.దేవేందర్‌రెడ్డి, జి. గోవర్ధన్‌గిరి, డాక్టర్ టి. సైదులు, ఎస్. ప్రభాకర్, బి. రమ్య, డి. అంజయ్య, గ్రంథపాలకులు డాక్టర్ ఆనందం దుర్గా ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సంస్థాన్‌నారాయణపురం నూతన ఎస్‌గా జగన్

*సంస్థాన్‌నారాయణపురం. ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా జగన్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా బొబ్బిళ్ల మురళి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త*



చౌటుప్పల్ శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ చైర్మన్‌గా బొబ్బిళ్ల మురళి నియమితులయ్యారు. ఈ మేరకు మండలంలోని పలు ఆలయాలకు పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ నియామక పత్రాలను జారీ చేయగా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి ఆయా ఆలయాల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులకు బుధవారం అందజేశారు. చౌటుప్పల్ రామాలయ కమిటీ సభ్యులుగా కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం , పోలోజు శ్రీలత, తూర్పాటి నర్సిహాలు నియమితులయ్యారు. తమ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులకు మురళి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా లింగోజిగూడెంలోని శివ మహాదేవ ఆలయ కమిటీ చైర్మన్‌గా బంమీది ఎల్లయ్య, సభ్యులుగా బాతరాజు యాదయ్య, మందోరి నరేన్, జోసి అన్నపూర్ణ, జాత రాజు, స్వామిలు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, పబ్బు రాజుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులు, మొగుదాల రమేష్‌గౌడ్, అంతటి బాలరాజు, తిగుళ్ల చంద్రయ్య, వెంకన్న, ఊదరి నర్సింహా, ఎర్రగోని లింగస్వామి, చింతల సాయిలు, కళ్లెం దయాకర్‌రెడ్డి, శ్రీకాంత్, ఆవుల ఏసు, చింతల వెంకట్‌రెడ్డి, బండమీది వెంకటేశం, శామకూర యాదయ్య, మాదని గోపాల్, రావుల స్వామి, ఎజాజ్ తదితరులున్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించడమే తమ లక్ష్యం : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 17వ వార్డు రత్నానగర్‌లోని రోజ్‌బర్డ్స్ స్కూల్ పక్కన నూతనంగా వేసిన బోరును ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ల నాయక్, స్థానిక కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కాలనీ వాసులు దొంకల యాదగిరి, జాఫర్, ఖాదర్, గనిమియా తదితరులున్నారు.

## సోమనాథేశ్వర వజ్ర లింగ దివ్య స్వర్ణిమ రథోత్స వేడుకలు

*బీబీనగర్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త*

పరమాత్ముని దివ్య అవతారణ కర్తవ్యాములను ప్రజలకు వివరించేందుకు మండలంలోని మహాదేవపురం గ్రామంలో గల రాజయోగ మెడిటేషన్ సెంటర్ బ్రహ్మకుమారీస్ సైలెంట్ రిట్రిట్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోమనాథేశ్వర వజ్ర లింగ దర్శనం దివ్య స్వర్ణిమ రథంను బుధవారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, బ్రహ్మకుమారీస్ దీదీ లు ప్రారంభించారు. వజ్ర లింగ దర్శనం దివ్య స్వర్ణిమ రథం మహాదేవపురం, కొండమడుగు, రాయరావుపేట, నెమరుగొమ్ముల, జమీలాపేట తదితర గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. ఈ రథయా త్ర మహాశివరాత్రి సందర్భంగా ప్రారంభించినట్లు సైలెంట్ రిట్రిట్ సెంటర్ నిర్వాహకులు తెలిపారు. పరమ శివుడి సందేశాన్ని అందరికి తెలియజేయాలన్నదే ముఖ్య ఉద్దేశమన్నారు. దివ్య స్వర్ణ వ్రతం ఐదు సం.రాల నుంచి 6 వేల గ్రామాల్లో లక్షలాది మంది భక్తులకు భగవంతుని సందేశం, రాజయోగము అనగా మానవుడు సంపూర్ణ సుఖం, శాంతి ఆనందమయ జీవితంలో ఎలా జీవించాలని తెలియజేస్తూ ఇప్పుడు మన ఈ ప్రాంతంలోకి విచ్చేసింది. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, మధుసూదన్, కార్తీక్, జయశంకర్, సునిత, రవ్వ, శైనాజ్, రమ్య, బ్రహ్మకుమారీ గీత, స్వర్ణలత తదితరులున్నారు.



## నందికొండ మున్సిపాలిటీలో జరుగుతున్న పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త):*

నాగార్జునసాగర నందికొండ మున్సిపాలిటీకి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ కాలనీలో జరుగుతున్న పనులను బుధవారం పరిశీలించి పనులు పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కార్మిక సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించారు. వీరి వెంట మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 16వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం రోజున జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు చదువుకోవటానికి అన్ని రకాల వసతులతో బాటు, అన్ని రకాల గ్రూపులు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ




కళాశాలలు, పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. 16 సంవత్సరాలు పూర్తి చేసుకొని 17వ సంవత్సరంలో అడుగుపెడుతున్న చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించడంలో నిరంతరం కృషి చేస్తున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సర వీడ్కోలు పార్టీని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ మధుసూధన్, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, అధ్యాపక బృందం జనార్ధన్, మహేందర్, గోవర్ధన్‌రెడ్డి, కృష్ణమోహన్, రవికుమార్, అనిత, మమత, స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

## కొప్పులకు ఎంపీగా అవకాశం కల్పించండి

**- కాంగ్రెస్ నాయకులు**



గోదావరిఖని, ప్రభాతవార్త.

త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్‌కు అవకాశం కల్పించాలని, ఆ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికలలో స్థానికేతరులకు టికెట్ ఇస్తున్న అధిష్టానం ఈసారి మాత్రం స్థానికులకు ఇవ్వాలని కోరారు. శంకర్ 30 ఏళ్ల నుంచి పార్టీలో వివిధ పదవులు చేపట్టారని, ఇప్పటి వరకు పార్టీకి సేవలు అందిస్తూ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారని గుర్తు చేశారు. విద్యావంతుడైన శంకర్‌కు ఎంపీ టీకెట్ ఇవ్వాలని, ఈ విషయంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చొరవ తీసుకొని టికెట్ ఇప్పించే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ రామగుండం నాయకుల మధ్య ఎలాంటి బేధాభిప్రాయాలు లేవని, ఐక్యంగా ఉన్నట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో పార్టీ, దాని అనుబంధ సంఘాల నాయకులు బొమ్మక రాజేష్, ముస్తాఫా, సింహాచలం, నాయిని ఓదెలు, దాసరి విజయ్, గడ్డం శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కార్పెంటర్స్ నియోజక వర్గ అధ్యక్షులుగా నారోజు సత్యనారాయణ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ స్టేట్ కార్పెంటర్స్, వడ్రంగుల సంఘం పెద్దపల్లి జిల్లా పార్లమెంట్ నియోజక వర్గ అధ్యక్షులుగా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన నారోజు సత్యనారాయణ చారి నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల అనంత చారి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా నియమితులైన నారోజు సత్యనారాయణ చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వడ్రంగి వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారు 20లక్షల మంది ఉన్నారని, ప్రతి నియోజక వర్గంలో ఇలా 20వేల ఓటు బ్యాంక్ వండ్రంగి సామాజిక వర్గానికి చెందిన ఉన్నారని తెలిపారు. వండ్రంగులు గత ఎన్నో ఏళ్లుగా ఎలాంటి అభివృద్ధికి నోచు కోవడం లేదని, పాలక ప్రభుత్వాలు వడ్రంగులను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. వడ్రంగుల హక్కుల సాధన కోసం తన సాయశక్తుల పని చేస్తానని అన్నారు. తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మల్లెల అనంత చారికి ఈ సందర్భంగా నారోజు సత్యనారాయణ చారి కృతజ్ఞతలు తెలిపారు

## బదిలీ వర్కర్స్ ఉద్యోగులకు ప్లేడేలు ఇవ్వాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో కార్మికులతో మమేకమై విధులు నిర్వహిస్తున్న బదిలీ వర్కర్ ఆడ మగ సమ భాగమైన కార్మికులకు ప్లేడేలు ఇవ్వకుండా బదిలీ వర్కర్ కార్మికులను శ్రమదోపిడీకి గురి చేసి ఆర్థికంగా యాజమాన్యం శ్రమదోపిడీకి గురి చేస్తుందని, సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో జిఎం బదిలీ వర్కర్లకు కూడా ప్లేడేలు ఇవ్వాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు దశలవారీగా నిర్వహించేందకు కార్యాచరణ ప్రకటిస్తుందని హెచ్చరించారు. యూనియన్ ఏరియా ఉపాధ్యక్షులు మీర్జా ఫయాజ్ బేగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కన్నం రాంచందర్, ఇందారపు రాయపోషం, పోగుల శేఖర్ తదితరులున్నారు.

## మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పర్యావరణ పరిరక్షణ అంశంపై గత సంవత్సరం సెప్టెంబర్ 15న సత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీ ఫలితాలను బుధవారం ప్రకటించిన నేపథ్యంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ తృతీయ సంవత్సం చదువుతున్న విద్యార్థి బండి మణిచంద్ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్నారు. మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన బండి మణిచంద్ మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం అందుకోగా మండల స్థాయిలో బికాం ప్రథమ సం. చదువుతున్న విద్యార్థిని మైలారం ప్రతిభకు ద్వితీయ బహుమతి, బికాం తృతీయ సం. చదువుతున్న ఎం.రిచాకు తృతీయ బహుమతి లభించిందని, అలాగే ఇంగ్లీష్ మీడియంలో మాత్రం బిఎ ద్వితీయ సం. చదువుతున్న సిహెచ్ సాయిబాబాకు ప్రథమ బహుమతి, బిఎ ప్రథమ సం. చదువుతున్న టి.రాజేష్‌కు ద్వితీయ బహుమతి లభించిందని నిర్వహకులు తెలిపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కె.వెంకయ్య, ఆకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేంధర్, అధ్యాపకులు మనోజ్‌కుమార్, గట్టయ్య, అంజయ్య, గణేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీళ్ళ కోసం మరమ్మత్తు పనులు ప్రారంభించిన మున్సిపల్ మిషన్ భగీరథ అధికారులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని మూడో వార్డు ందిరానగర్‌లో సుమారు పది రోజుల నుండి నీళ్ళ కోసం ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గురువారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మిషన్ భగీరథ అధికారులు కాలనీలో పైప్‌లైన్ పనులను జెసిబితో ప్రారంభించారు. కాగా మరమ్మత్తు పనులు ప్రారంభించిన మున్సిపల్ అదికారులకు, మిషన్ భగీరథ అధికారులకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన భగీరథ ఇంజనీర్ నాగరాజు, మున్సిపల్ అదికారులు నర్సయ్య, కాలనీ వాసులు గోరుమంతుల సురేంధర్, బర్ల శ్రీనివాస్, బర్ల బద్రి, బాబు, తదితరులున్నారు.

# కోరుట్ల వార్త

## బీజేపీ పట్టణ కమిటీ నియామకం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణ బీజేపీ నూతన కమిటీని నియమించినట్లు బీజేపీ పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్ తెలిపారు. బీజేపీ పట్టణ కార్యదర్శిగా చెట్లపల్లి సాగర్, ఉపాధ్యక్షులుగా ఆదిపెల్లి మహేష్, ఎర్ర రాజేందర్, కంఠం ఉదయ్, ఉరుమడ్ల నరేష్, ముల్క ఆంజనేయులు, ఒల్ళోజి నగేష్, కార్యదర్శులుగా నల్ల రాజేందర్, తోట రాజేశం, గడ్డం రాజశేఖర్, చెట్లపల్లి ఓంప్రకాశ్, నారవేని అశోక్, పిట్టల హేమలత, అందుర్తి శ్రీనివాస్, జాప నరేష్, కార్యవర్గ సభ్యులుగా మ్యాకల గణేష్, చింతకింది గోపాల్, జాగిలం శంకర్, సంపతి మల్లేశం, అక్మల్, సంకు రమేష్, నేమూరి విజయ్, ఆడెపు నవీన్, చాంద్‌పాషా, తునికి శ్యామ్, కోశాధికారిగా గుద్దేటి రాజేందర్, యువమోర్చ అధ్యక్షులుగా కలాల సాయిచంద్, దళిత మోర్చా అ ధ్యక్షులు బెక్కం అశోక్, కిసాన్ మోర్చా అధ్యక్షులుగా ఎల్లాల నారాయణరెడ్డి, మహిళా మోర్చ అధ్యక్షురాలుగా అయిలాపురం పద్మరాణి, మైనార్టీ మోర్చ అధ్యక్షులు ఎండి.అర్షద్ మసూద్, ఓబీసీ మోర్చ అధ్యక్షులు గండ్ర వెంకటేష్‌లు ఎన్నికయ్యారు.

## అంగరంగా వైభవంగా గద్దె పైకి చేరుకున్న సారలమ్మ



శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామంలో జరుగుతున్న సమ్మక్క - సారలమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. బుధ వారం గిరిజన సాంప్రదాయం ప్రకారం కోయ పూజారుల ఆధ్వర్యంలో శివసత్తుల పూనకాలతో సారలమ్మ గద్దెకు చేరుకుంది. భక్తులు సందడితో స్వాగతం పలికారు. సారలమ్మ గద్దెకు చేరుకోవడంతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటి చైర్మన్ గుర్రం స్వామి, జాతర ఎండోమెంట్ అధికారి డివి మారుతి రావు, కమిటి సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహం నిర్మాణంపై వివాదం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న శివాజీ విగ్రహంపై వివాదం నెలకొంది. రామన్నపేట గ్రామానికి వెళ్లే చౌరస్తాలో బిజెపి నాయకులు శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండగా, ఇదే గ్రామానికి చెందిన నరేష్ అనే యువకుడు విగ్రహం ఏర్పాటుతో తమ ఇంటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వివాదానికి దిగాడు. ఇరు వర్గాల మధ్య వివాదం నెలకొనడంతో బిజెపి నాయకులు, నరేష్ అనే యువకుడు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. సంఘటన స్థలాన్ని చందుర్తి ఎస్ః శ్రీకాంత్ సందర్శించి, స్థానికుల నుంచి వివరాలను తెలుసుకున్నారు.



# ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ త్వరగా కోలుకోవాలి

## పొలాస లలితమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**

ఇటీవల జగిత్యాల జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వం విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ త్వరగా కోలుకుని ప్రజాసేవాలో నిమగ్నం కావాలని జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి లలితమాత అమ్మవారిని వేడుకున్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర లలితమాత ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ ఆరోగ్యం కుదుటపడాలని కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో సుహాసినిలు ప్రత్యేక పూజలు చేయగా ఆలయ పూజారి పాలేపు అజయ్‌శర్మ లక్ష్మణ్ కుమార్ గోత్ర నామాధులతో అర్చన చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ ఆరోగ్యంతో ఆసుపత్రి నుండి డిచార్జీ అయి ఎప్పటిలాగే ప్రజాసేవాలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు. అలాగే ఎమ్మెల్యే నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని, ధర్మపురి నియోజకవర్గం ప్రజల పక్షాన అమ్మవారిని వేడుకున్నానని కిషన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో శ్రీ లలితమాత ఆలయ ఫౌండరీ



ఛైర్మన్ చెల్లం స్వరూప, పెద్ది అశ్విని, పూటూరి కళ్యాణి, సత్తయ్య, మహేంధర్, శ్రీనాథ్, రాజేశం, మహేష్, అమర్, మహిళలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన



**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు గొల్లపల్లి ఎస్సై సిహెచ్ సతీష్ ఆధ్వర్యంలో బుధవారం గొల్లపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కాలేజిలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల, విద్యార్థులు పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, టెక్నాలజీని వాడుకొని నేరగాల్లు డబ్బులు దోచుకుంటున్నారని, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు లింకులు ఈమెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 లేదా 100 కు కాల్ చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగి నష్టాల గురించి, విద్యార్థులు చెడు అలవాట్లువైపు ఆకర్షణ అయితే వచ్చే నష్టాలు కుటుంబీకులు పొందే దు:ఖాలు వివరిస్తూ చెడు అలవాట్లకు విద్యార్థులు మొదటి నుంచే దూరంగా ఉండాలన్నారు. మహిళలపై జరిగే నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళా చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఈరవేని రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్, కళాశాల సిబ్బంది, అలాగే పోలీస్ సిబ్బంది అయిన వేణు, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## శ్రీరాములపల్లిలో నూతన అంబేద్కర్ సంఘం కార్యవర్గ ఎంపిక

**కొడిమ్యాల, ప్రభాతవార్త :**

కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామంలో నూతన కమిటీని, సీనియర్ నాయకులు బండపల్లి అంజన్‌కుమార్, బండపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో అధ్యక్షులుగా బండపల్లి శంకరయ్య, ఉపాధ్యాక్షులుగా బండపల్లి తిరుపతి, సెక్రటరీగా బండపల్లి నర్సయ్య, కోశాధికారిగా దోమకొండ ఉదయ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు.



## తహాశీల్దార్, ఎస్సైలను కలిసిన బిసి సంఘం నాయకులు



**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

నూతనంగా బాధ్యతలు చేపట్టిన గొల్లపల్లి తహాశీల్దార్ జమీర్, సబ్ ఇన్స్పెక్టర్ చిర్ర సతీష్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బిసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల మహిపాల్, బిసి యువజన సంఘం మండల అధ్యక్షులు, సిరికొండ తిరుపతి, బిసి సేవా మండల అధ్యక్షులు రాజేష్, విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షులు తాడూరి సంజయ్, నాయకులు వేల్పుల బన్నీ, బొడ్ల గంగాధర్, శశి, విలసగరం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యాక్షులుగా రమేష్

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**



సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక జగిత్యాల జిల్లా ఉపాద్యాక్షులుగా పెగడపల్లి మండలం బతికెపల్లికి చెందిన న్యాయవాది రాగం రమేష్‌ను నియమిస్తూ బుధవారం జిల్లా అధ్యక్షులు రవీంధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాగం రమేష్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం ప్రజల పక్షాన పోరాటం చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జరిగే అవినీతిని సహ చట్టం ద్వారా అరికడతానని పేర్కొన్నారు. నా నియామకానికి సహకరించిన జవ్వాజి రవీంధర్, పిల్లి బాలకృష్ణ, ఎన్నమనేని శ్రీనివాస్ రావులకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. రమేష్ నియామకం పట్ల జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## పర్టిలైజర్ షాపుల ఆకస్మిక తనిఖీ

**వెల్గటూర్, ప్రభాతవార్త :**

ప్రతి పర్టిలైజర్ దుకాణ నిర్వాహకులు స్టాక్ రిజిస్టర్‌లో ఖచ్చితంగా వివరాలు నమోదు చేయాలని ఎడిఎ రామచందర్ నిర్వాహకులకు సూచించారు. బుధవారం వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లో పర్టిలైజర్ షాపులను సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా దుకాణాలలో స్టాక్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు, ఆన్‌లైన్, ఈపాస్ బిల్లులను పరిశీలించి, రైతులకు ఈపాస్ ద్వారానే ఎరువులు అమ్మాలన్నారు. ప్రతి క్రయ, విక్రయాలను రసీదులు ఖచ్చితంగా ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ శాఖ నుంచి షాపుకు సంబంధించిన లైసెన్స్ రెన్యూవల్‌ను సకాలంలో పొందాలని, రోజువారీగా స్టాక్ బోర్డుపై వివరాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు అయ్యోరి వినోద్, అజయ్, భువన్‌లు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ,బ్రహ్మోత్సవాలులో భాగంగా మాఘ శుద్వాదశి బుధవారం రోజున స్వామివారిని గ్రామ పంచాయతీ నుండి స్వామివారిని బాజా బీజంత్రిలతో స్వామి వారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారి సన్నిదికి తీసుకువచ్చి ఘనంగా కళ్యాణంను గ్రామస్తులు, భూదాతలు బోనగిరి శివనాగయ్య వంశీకులు ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణంను శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య పర్యవేక్షణలో శ్రీమాన్ కొండపాలకల కోదండరాం బృందం, ఆలయ అర్చకులు ఎటూరి ఆంజనేయ చారి శ్రీవారి కళ్యాణం నిర్వహించడం జరిగింది. కళ్యాణ్తరం భక్తులకు ప్రసాదంగా అన్నదానంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సభ్యులు, ఎంపిటిసి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ నిర్వాహకులు అందరూ కలిసి కళ్యాణం నిర్వహించారు.

## సిసి రహదారులకు శంకుస్థాపన



**కొడిమ్యాల, ప్రభాతవార్త :**

కొడిమ్యాల మండలంలోని 10 గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి రూ.1.61 కోట్లతో చేపడుతున్న సిసి రోడ్డుల నిర్మాణం పనులకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు పాటు స్థానికులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ చంద్రశేఖర్, గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శిలు, మండల అధికారులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల నాయకులు, నారాయణగౌడ్, మల్లికార్జున్ రెడ్డి, జీవన్‌రెడ్డి, కమలాకర్ రెడ్డి, ముత్యంరెడ్డి, గోల్కొండ రాజు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మకు మొక్కులు చెల్లించిన తహసీల్దార్



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి పెద్దరాతుపల్లి,మిర్జంపేట గ్రామాలలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను తహసీల్దార్ జహేద్ పాషా పరిశీలించారు. ఈ సందర్భంగా వనదేవతలకు మొక్కులు చెల్లించారు. మిర్జంపేట జాతరలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు జాతరలో రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చూడాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తనకు సమాచారం అందించాలని సూచించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్,ఆర్ఐ ఉదయశ్రీ,రెవెన్యూ సిబ్బంది మహేష్,దాసరి విష్ణువర్ధన్‌రావు,తదితరులు ఉన్నారు.

## గద్దెకు చేరుకున్న బిడ్డ సారాలమ్మ



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఆసియాలోని అతిపెద్ద గిరిజన జాతరగా పేరు పొందిన సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం సారాలమ్మ రాకతో జన జాతర ప్రారంభమైంది. ఎలిగేడు లాలపల్లె శివారులోని పెండ్లి పోరుగుట్ట వద్ద జరిగే జాతరకు కోయ పూజారుల మంత్రోచ్ఛరణల మధ్య కంవనము నుండి సారాలమ్మను పురవీధుల మీదుగా పెండ్లి పోరుగుట్ట వద్ద సారాలమ్మ గద్దెకు చేరుకుంది. భక్తులు,ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు పెద్ద మొత్తంలో సారాలమ్మను గద్దెపై ప్రతిష్టించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి,వైస్ చైర్మన్ ప్రధాన కార్యదర్శి అమ్ముల కుమారస్వామి,కోశాధికారి బూర్ల సత్యనారాయణలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సంబురాలు



**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం బుధవారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్ హాజం ̆య్యారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల ఎం.ఎ కాలికి మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రద్ధగా ప్రణాళికతో చదువుతూ బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం ఎస్సై కిరణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువులో రాణిస్తూ బంగారు భవిష్యత్‌కై కృషి చేయాలని తెలిపారు. తల్లిదండ్రుల కష్టాన్ని వృథా చేయకుండా భవిష్యత్‌లో ఉన్నత స్థాయిలో స్థిరపడి మంచి స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రమీల, రాజేందర్, శ్రీనివాస్, రాజేశం, నరేష్, మహేష , రాజశ్రీ, జూనియర్ అసిస్టెంట్‌లు రాజన్, మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన పద్మశాలి మండలాధ్యక్షుడు



**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

మల్లాపూర్ ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కిరణ్‌కుమార్ గౌడ్‌ను పోలీస్ స్టేషన్ కార్యాలయంలో పద్మశాలి మండలాధ్యక్షుడు అయ్యోరి దశరథం, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మైదాస్ శ్రీనివాస్, నాయకుడు కమలాకర్‌రెడ్డిలు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిం ̆క్షణకై ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు.

## ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ సభ్యుడు మల్లాపూర్ మండలంలోని ఒబులాపూర్ గ్రామానికి చెందిన డా.వెంకటేష్ ఇటీవల మృతి చెందగా ఆర్థిక సాయంగా మల్లాపూర్ ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షుడు డా.లక్ష్మినర్సయ్య ఆధ్వర్యంలో బుధవారం రూ.10 వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, గౌరవాధ్యక్షుడు డా.కాశీనాథ్, డా.రమేష్, డా.సుధాకర్, డా.రాజేంధర్, డా.రాజరాం, డా. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానం ఏర్పాటు కోసం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

గ్రామయువకుల సౌకర్యార్థం మండలంలోని రేగుంట గ్రామంలో గ్రామస్థులు కొనుగోలు చేసిన స్థలంలో వ్యవసాయ మార్కెట్, క్రీడా మైదానం ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ రేగుంట అల్ యూత్ ఆసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గణవేని మల్లేష్‌యాదవ్ ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామ యువకులు చెడు వ్యసనాల వైపు దృష్టి సారించకుండా క్రీడల వైపు దృష్టి సారించి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకుని శారీరక ధారుడ్యాన్ని పెంపొందించుకొని ముందుకు సాగి బంగారు భవిష్యత్‌ని పొందేలా అనువుగా క్రీడా మైదానాన్ని, రైతులు పండించిన పంట అమ్మక కొనుగోళ్ళ కొరకు వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి ఏలేటి శేఖర్‌రెడ్డి, కార్యదర్శి ఆశోక్, సంయుక్త కార్యదర్శి సిరికొండ మహిపాల్, సభ్యులు నిమ్మల ఆశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలోని లంబాడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బండారుపల్లి కరుణ–తిరుపతి గార్ల కూతురు వివాహానికి బుధవారం రోజున హుస్నాబాద్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ హాజరై నూతన వధూవరులు రోషిణి–ప్రశాంత్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు మామిడి అంజయ్య, నాయకులు సాంబారి కొమురయ్య, అన్నాడి మల్లిఖార్జున్‌రెడ్డి, కత్తుల రమేష్, కల్వల రాజశేఖర్‌రెడ్డి, మిట్టపల్లి మల్లేశం, బోయిని శ్రీనివాస్, బుర్ర తిరుపతి, నాగెల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం రెండువ రోజు కొనసాగాయి. ఉదయం ప్రాత: కాల పూజ మూలమూర్తులకు మహాస్నాపన అభిషేకము మంగళ హారతి మంత్రపుష్పము స్థాపిత దేవత హవవనములు సాయంకాలం పూజ మంగళ ̆హారతి మంత్రపుష్పం హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రవీణ్‌శర్మ తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు ఎర్రబాటి రాజేశ్వరరావు హైకోర్టు న్యాయవాది అశోక్‌రావు దంపతులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వివిధ గ్రామాలు నుండి భక్తులు ఉత్సవాలను సందర్శించి స్వామి కృపకు పాత్రులయ్యారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్ నుండి మెట్‌పల్లికి అక్రమ ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను బుధవారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

# అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతాం

- మల్యాల సిఐ దామోదర రెడ్డి

మల్యాల, ప్రభాతవార్త: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని మల్యాల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. దామోదర రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... సర్కిల్ పరిధిలోని మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి మండలాల్లో అసాంఘిక శక్తులపై, చట్ట వ్యతిరేకంగా, మట్టితో పాటు, ఇసుక డంపింగ్, అక్రమ రవాణాకు పాల్పడితే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేస్తామని సిఐ పేర్కొన్నారు. అంతేకాకుండా జాతీయ ప్రజా పంపిణీ పథకంకు సంబంధించిన రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడినట్లయితే కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే పిడి యాక్ట్ కూడా పెట్టేందుకు వెనుకాడబోమన్నారు. జీవితాలను నాశనం చేసే గంజాయి సరఫరా కుటుంబాలను విచ్చిన్నం చేసే జూదం లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతామని కూడా సిఐ తెలిపారు. వీటిపై సమాచారం పోలీసులకు అందించాలని ఆయన కోరారు. కాగా ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లను, ఒక లారీని పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు, మల్యాలలో ఇసుక డంప్ పై దాడి జరిపి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పెగడపల్లి మండలంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురిపై, పేకాట ఆడుతున్న శిబిరంపై దాడి చేసి ఆరుగురు పై కేసు నమోదు చేశామని సిఐ తెలిపారు. సర్కిల్ పరిధిలో అసాంఘిక శక్తుల చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక పోలీస్ బృందంతో నిఘా వేసినట్లు, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించి అనుమానితులు, అసాంఘిక శక్తుల కదలికలపై వెంటనే 100



నెంబర్ కు లేదా సిఐ సెల్ 8712656818 నెంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

-- కొండగట్టు పై ప్రత్యేక నజర్...

కాగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆలయానికి వేలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్న క్రమంలో అసాంఘిక శక్తుల కార్యకలాపాలపై పోలీస్ బృందాలతో నజర్ పెట్టినట్లు సిఐ తెలిపారు. భక్తులకు, స్థానికులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై సహించబోమని అన్నారు. అంతేకాకుండా కొండగట్టు కేంద్రంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉక్కుపాదం మోపి వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తామని కూడా సిఐ హెచ్చరించారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## దశదిన కర్మకు తనవంతు సాయం





రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ప్రశాంత్ నగర్ కు చెందిన హనుమంతు సుబ్బారావు ఇటీవలె స్వర్గస్తులయ్యారు.అదేరోజు విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సింగరేణి ఉద్యోగి రేండ్ల కుమారస్వామి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం అంత్యక్రియల కోసం సుబ్బారావు కుటుంబానికి ఐదువేలు ఆర్థిక సహాయం అందజేశారు.బుధవారం రోజు దశదిన కర్మ కార్యక్రమం ఉండగా మళ్ళీ ఆ కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు 15కిలోల చికెన్ అందజేశారు.ఆ కుటుంబానికి అండగా ఉంటానని చెప్పి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు రేండ్ల కుమారస్వామి ని స్థానికులు మరోసారి అభినందించారు.ఈ కార్యక్రమంలో మహేందర్,శ్రీకాంత్ ఉన్నారు.

## మొక్కల సంరక్షణ విస్మరిస్తే చర్యలు

-డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ



కోనరావుపేట,ప్రభాతవార్త: నర్సరీల్లో ఉన్న మొక్కల సంరక్షణ బాధ్యతలను విస్మరిస్తే చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహసీల్దార్, గ్రామ ప్రత్యేక అధికారి బొబ్బిలి సత్యనారాయణ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలోని నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకం పై నిర్వహకులు జాగ్రత్తలు తీసుకోవాలని, మొక్కలు ఎండిపోకుండా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం నీళ్ల పోయాలన్నారు. మొక్కలు ఎండిపోతే మాత్రం ఉపేక్షించేది లేదన్నారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త,చెత్తదారంను ప్రజలు గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లోనే వేయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, స్థానికులు ఉన్నారు.

## ఎంపీఓని కలిసిన కాంగ్రెస్ నాయకులు



సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త: నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిరిసిల్ల మోటర్ సైకిల్ ఇన్స్పెక్టర్ శోభన్‌బాబును మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ నాయకులు కలిశారు. బుధవారం తన కార్యాలయంలో కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల అశోక్,శ్రీనివాస్‌లకు కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత వాహనదారులకు మెరుగైనా సేవలందించి, జిల్లాకు, తనకు మంచి పేరు రావాలని ఆకాంక్షించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

-రూ.10 వేల నగదు, బియ్యం అందజేత

కోనరావుపేట,ప్రభాతవార్త: కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన రమేష్ కుటుంబానికి బీజేపీ నాయకులు ఆర్థిక సాయం అందించారు. కొద్ది రోజుల క్రితం రమేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, ఆ కుటుంబం పెద్ద దిక్కును కొల్పోయింది. దీంతో కనగర్తి బీజేపీ గ్రామశాఖ నాయకులు కలిసి రమేష్ భార్యకు రూ.10 వేల నగదుతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. రమేష్ పార్టీ బలోపేతం కోసం అహర్నిషల్ కృషి చేసేవా డనీ, తాను ఈ లోకం లేకపోయిన తన సేవలు ఎప్పటికి పార్టీ గుర్తు పెట్టుకుంటుందన్నారు. అలాగే రమేష్ కుటుంబానికి పార్టీతో పాటు నాయ కులు,కార్యకర్తలు అండగా ఉంటుందన్నారు. నాయకులు రామచంద్రం, శ్రీనివాస్‌రెడ్డి,లచ్చిరెడ్డి, సంతోష్‌తో పాటు పలువురు ఉన్నారు.



## రాష్ట్ర స్థాయి వైజ్ఞాన సదస్సుకు విద్యార్థి ఎంపిక



ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త : బ్రీతింగ్ ఆనలైజర్ సెన్సార్ తయారు చేసి ప్రమాదాలు జరగకుండా నియంత్రించే పరికరాన్ని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని హై స్కూల్‌కు చెందిన బండి రిత్విక్ తయారు చేసినట్లు గైడ్ టీచర్ దస్తగిరి శివకుమార్ బుధవారం తెలిపారు. ఈ మేరకు శివకుమార్ మాట్లాడుతూ అల్కహాల్ బ్రీతింగ్ అనలైజర్ అనేది మైక్ర ఓ ఎలక్ట్రో మెకానికల్ సిస్టం అనే సూత్రంపై ఆధారపడి పనిచేస్తుందని తెలిపారు. డ్రైవర్ అల్కహాల్ సేవించి వాహనం నడిపాలని ప్రయత్నిస్తే సెన్సార్ గుర్తించి వాహనం స్టార్ట్ కాకుండా డ్రైవర్‌ను హెచ్చరిస్తుందని తెలిపారు.ఈ ప్రాజెక్టు తయారు చేసిన బండి రిత్విక్‌ను జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు నాగరాజు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు రాజన్న, చిన్నయ్య, నర్సయ్య, యేసురత్నంలు అభినందించారు.

## రుద్రవరం హెల్త్ సబ్ సెంటర్ కు భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ శ్రీనివాస్



వేములవాడ రూరల్, ప్రభాత వార్త: రుద్రవరం గ్రామంలో నూతనంగా 25 లక్షలతో నిర్మించబోతున్న ప్రభుత్వ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి మ్యాకల రవి, రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవ రావు, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, స్థానిక తాజా, మాజీ సర్పంచ్ ఊరడీ రాంరెడ్డి, ఎంపిటిసి గాలిపల్లి సువర్ణ స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య, గ్రామశాఖ అధ్యక్షులు కత్తి కనకయ్య, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విధులకు అటంకం కల్గించిన వ్యక్తిపై కేసు నమోదు

మెట్‌పల్లి - ప్రభాతవార్త : అటవీ శాఖ అధికారుల విధులకు అటంకం కల్గించిన సంగెపు జగదీష్ అనే వ్యక్తిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. వివరాల్లోకి వెళితే రంగరావుపేట బీట్ పరిధిలో ఆత్మనగర్ పరిధిలో అటవీ భూమిని చదును చేస్తున్నట్లు సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారి శివరాజ్ సంఘటన స్థలానికి చేరుకుని ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ,కారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

# సమక్క-సారలమ్మ స్ఫూర్తితో ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం

**- శివంగాళపల్లిలో అమ్మవారి గద్దెలను దర్శించుకున్న ఆదిశ్రీనివాస్**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** సమక్క-సారలమ్మ పోరాట స్ఫూర్తితో ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం శివంగాళపల్లి గ్రామంలో ప్రారంభమైనా సమక్క-సారలమ్మ జాతర మహోత్సవంలో పాల్గొని, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పై నమన్నకం పెట్టుకుని, తమకు అధికారాన్ని కట్టబెట్టిన ప్రజలకు ఎప్పటికి అందుబాటులో ఉంటూ, వారి కష్ట,సుఖాల్లో పాలు పంచుకుంటామన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామన్నారు. గత పాలకుల పాలనలో ఈ ప్రాంతం పూర్తిగా వెనుకబడి ఉందనీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్రంలోనే మొదటి వరుసలో నిలిచేలా శక్తివంచన లేకుండా పని చేస్తామన్నారు. టెంపుల్ చైర్మన్‌గా ఉన్న సమయంలోనే కోనరావుపేటకు ప్రభుత్వ జూనియర్ కళాశాల తీసుకరావడంతో పాటు, మూలవాగు పై కాజ్‌వేలు నిర్మాణం చేపట్టిని విషయం ప్రజలకు తెలిసిందేనన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వం పాలనలో మూలవాగు పై ఒక్క వంతెన కూడా కట్టకపోవడమే ఈ ప్రాంత ప్రజల పై వారికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల కష్టాలు పూర్తిగా తొలగిపోయి, సబ్బండ వర్గాలు అభివృద్ధి పథంలో ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా,నాయకులు ఎల్లయ్య, గంగారెడ్డి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు సొంత గ్రామాలకు బాధితులు

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్ ప్రత్యేక చొరవతో**

**- దుబాయ్ దేశంలో 18 సంవత్సరాల జైలు నుంచి విముక్తి**

**- కుటుంబ సభ్యుల ఆనందబాష్పాలు**





**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఉన్న ఊర్లో ఉపాది లేక పొట్ట చేత పట్టుకుని దుబాయ్ వెళ్ళిన వారు అనుకోకుండ కేసుల్లో ఇరుక్కోవడంతో వారితో పాటు కుటుంబ సభ్యులు అనుభవించిన కష్టాలు వర్ణణాతీతంగా ఉంటాయి. ఏండ్లకు ఏండ్లు జైలు జీవితం అనుభవించి ఎట్టకేలకు సొంత గ్రామాలకు బాధితులు రావడంతో వారి కుటుంబ సభ్యులు ఆనందబాష్పాలు రాల్చారు. జైలు నుంచి విడుదల కోసం మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామరావు ప్రత్యేక చొరవతో సొంత గ్రామాలకు చేరుకున్నారు. హత్య కేసులో ఇరుక్కుని జైలు జీవితం గడుపుతున్న ఐదుగురు జిల్లా వాసులలో కోనరావుపేట మండలంకు చెందిన దండుగుల లక్ష్మన్ రెండు నెలల క్రితం దుబాయ్ జైలు నుంచి విడుదల అయ్యాడు. మరోకరు రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన శివరాత్రి హన్మంతు రెండు రోజుల క్రితం విడుదల అయి ఇంటి చేరుకున్నాడు. ప్రస్తుతం దుబాయ్ కోర్టు క్షమాబిక్షతో ఒక్కొక్కరు సొంత గ్రామాలకు చేరుకుంటున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన శివరాత్రి మల్లేశం, రవి అనే ఇద్దరన్నదమ్ములు బుదవారం ఇంటికి చేరుకున్నారు. చందుర్తి మండలంకు చెందిన మరో వ్యక్తి వెంకటేశ్ వచ్చే నెలలో విడుదల కానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పెద్దూరుకు చెందిన ఇద్దరు అన్నదమ్ములు 18 ఏండ్లపాటు జైలులో ఉండడంతో ఆ కుటుంబం నరకయాతన అనుభవించింది. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్ వీరి విడుదల కోసం ప్రత్యేకంగా విదేశాలకు వెళ్ళారు. ఎమ్మెల్యే కెటిఆర్ ఇద్దరు అన్నదమ్ములకు విమాన టికెట్లు సమకూర్చారు. బతుకుదెరువు కోసం వెళ్ళి జైలు జీవితం గడిపి సొంత గ్రామానికి అన్నదమ్ములు రావడంతో కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లారు. వారిని చూడగానే కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టారు. ఉపాది కోసం చందుర్తి మండలానికి చెందిన గోళం నాంపెల్లి, శివరాత్రి హన్మాండ్లు, కోనరావుపేట మండలానికి చెందిన దండుగుల లక్ష్మన్ , పెద్దూరుకు చెందిన శివరాత్రి మల్లేశం, రవిలు పద్దెనిమిది సంవత్సరాల క్రితం దుబాయ్‌కు వెళ్ళారు. వీరందరు వెళ్లిన ఆరు నెలల తరువాత నేపాల్‌కు చెందిన బహదూర్ సింగ్ అనే వాచ్‌మెన్ అక్కడ హత్యకు గురయ్యాడు. అక్కడ పని చేస్తున్న జిల్లాకు చెందిన ఐదుగురు ఈ కేసులో ఇరుక్కున్నారు. ఈ కేసులో ఇరుక్కున్న వీరికి బాష సరిగా రాకపోవడంతో నేరం రుజువు కావడంతో దుబాయ్ కోర్టులో జైలు శిక్ష విదించారు. దుబాయ్ చట్టాల ప్రకారం హత్యకు గురైన వ్యక్తి కుటుంబ సభ్యులు క్షమాబిక్ష పెడితే విడుదల చేసేందుకు అవకాశం ఉండడంతో 2011లో ఎమ్మెల్యే కెటిఆర్ చొరవ తీసుకుని నేపాల్ కూడ వెళ్ళి వచ్చారు. నేపాల్‌కు చెందిన బహదూర్ కుటుంబ సభ్యులతో లాయర్ అనురాద, ఇతర ప్రతినిధుల సహకారంతో క్షమాబిక్షపై సంతకాలు చేయించారు. వారందరికి కెటిఆర్ ఆర్థికంగా పదిహేను లక్షల రూపాయలను అందించారు. అప్పుడే దుబాయ్‌లో చట్టాలు మారడంతో విడుదల కష్టతరంగా మారి క్షమాబిక్ష పిటిషన్‌ను కొట్టివేసింది. సెప్టెంబర్ నెలలో మంత్రి కెటిఆర్ దుబాయ్ కోర్టులో బాధిత కుటుంబ సభ్యులతో తిరిగి కేసు వేయించి కేంద్ర విదేశాంగ సహకారంతో దుబాయ్ రాజు అపాయింట్‌మెంట్ సాదించి ఈ కేసులో క్షమాబిక్ష కోరడం అక్కడి అధికారులతో సమీక్షించారు. ఎట్టకేలకు ఇద్దరన్నదమ్ములు సొంత గ్రామాలకు రావడంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కెటిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ జీవింతాంతం రుణపడి ఉంటామని తెలిపారు.

# మంత్రి పొన్నం కలిసిన ఎస్‌యూ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఉద్యోగులు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో(ఎస్‌యూ) సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ద్వారా విధులు నిర్వహిస్తున్న వర్కర్స్, ఉద్యోగుల అవుట్ సోర్సింగ్ విధానానికి సహకరించాలని కోరుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఒక ప్రకటనలో బుధవారం తెలియజేశారు. శాతవాహన యూనివర్సిటీలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లో ఉండి వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వర్కర్స్, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను, కరీంనగర్ పట్టణం మంకమ్మతోటలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వివరించడం జరిగిందని ఆ ప్రకటనలో తెలిపారు. చాలి చాలని జీతాలతో అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించడం కోసం ప్రభుత్వ నిబంధనల మేరకు చట్టబద్ధంగా శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సంకసాల మల్లేష్ తీసుకుంటున్న చర్యలపై కొంతమంది పని గట్టుకొని చేస్తున్న అసత్య, దుష్ప్రచారాన్ని, మంత్రి దృష్టికి ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తరుపున తీసుకెళ్లడం జరిగిందన్నారు... యూనివర్సిటీపై గత కొన్ని రోజులుగా వస్తున్న అసత్య ప్రచారం, ఆరోపణలు, అవాస్తవాలపై మంత్రికి వివరించడం జరిగిందన్నారు... దీంతో మంత్రి సానుకూలంగా స్పందించనట్లు యూనియన్ నాయకులు తెలిపారు. జీవో ప్రకారం మాత్రమే సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి పొన్నం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన వారిలో కరీంనగర్ ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడితో పాటు వైస్ ప్రెసిడెంట్ కిషన్ గౌడ్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులైన యూనియన్ నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.

# మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి

**- ఆర్టీసీ ఈడికి సూచించిన ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు**



**మంథని - ప్రభాతవార్త:** మేడారం జాతరకు తరలివెళ్లే భక్తులకు ఆర్టీసీ బస్సులు వీలైనన్ని ఏర్పాట్లు చేసి వారికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నిరకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు ఆర్టీసీ ఈడి ముని శేఖర్‌కు సూచించారు. బుధవారం రా త్రి మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులతోకలసి మంథని ఆర్టీసీ బస్టాండ్‌లో మేడారం జాతరకు ప్రత్యేక బస్సుల్లో తరలివెళ్లే భక్తుల సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న ఆర్టీసీ ఈడి ముని శేఖర్‌తో రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ద్వార ఫోన్‌లో మాట్లాడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతరకు వెళ్లే భక్తులకు సరిపడ బస్సులను అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వార ఉచిత బస్సు సౌకర్యం మేడారం భక్తులకు కూడ కల్పించినట్లు దీనిని మహిళా భక్తులు సద్వినియోగం చేసుకునేలా ఆర్టీసీ అధికారులు చూడాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు భక్తులు సురక్షితంగా వెళ్లి రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండారి ప్రసాద్, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు భారీ బందోబస్తు ఏర్పాట్లు

**- మఫ్టీలో పోలీసులు పహారా - పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలంలోని తుర్కలమద్దికుంట గ్రామంలో పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ హనుమంతునిపేట గ్రామంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర దృష్ట్యా, జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు, అదేవిధంగా జాతరలో పెద్దపల్లి పోలీసులు మఫ్టీలో జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా చూసే ఉద్దేశ్యంతో ఉత్సవ కమిటీకి తగు సూచనలు తెలిపి, జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. వారితోపాటు సిఐ ఆర్.కృష్ణ, ఎస్ఐ 2 మల్లేష్ ఉన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవరుచుకోవాలి

**- జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి నారాయణ**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవరుచకోవాలని జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి నారాయణ, మెట్‌పల్లి డిఎస్‌పి ఉమ మహేశ్వర్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ మొదటి స.ం విద్యార్థులు వీడ్కోలు పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి నారాయణ, మెట్‌పల్లి డిఎస్పి ఉమ మహేశ్వర్‌రావు, సిఐ లక్ష్మి నారాయణ, స్థానిక ఎస్సై అనిల్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అవరోధించాలంటే మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత లక్ష్యాలను అవరోధించి ముందుకు సాగాలని సూచించారు. కాగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్, రిటైర్డ్ మాజీ ప్రిన్సిపాల్ తుంగూరి లక్ష్మినారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అంతర్గత ఫిర్యాదు కమిటీలను బలోపేతం చేయండి




- సఖీ కేంద్రాన్ని ఆశ్రయించిన వారికి సత్వర న్యాయం - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ప్రభాతవార్త:** పనిచేసే చోట మహిళలపై వేధింపులు పూర్తిగా నిరోధించేందుకు జిల్లాలో అంతర్గత ఫిర్యాదు కమిటీలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సఖి కేంద్రం సమన్వయ సమావేశాన్ని బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఐసిసిలను బలోపేతం చేయాలన్నారు. మహిళలపై వేధింపుల నిరోధక చట్టాలు, కమిటీల ఏర్పాటుపై అందరికీ తెలిసేలా పని ప్రదేశాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని మహిళ, శిశు సంక్షేమ శాఖను ఆదేశించారు. ఈ మేరకు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని పేర్కొన్నారు. 8 మండలాలకు ఒక జెండర్ స్పెషలిస్టును నోడల్ అధికారిగా నియమించాలని తెలిపారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ సహకారంతో మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిహెచ్ఈడబ్ల్యు సిబ్బందిని ఆదేశించారు. లైంగిక వేధింపుల నిరోధానికి త్వరలో అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.

**సఖీ కేంద్రాన్ని ఆశ్రయించిన వారికి సత్వర న్యాయం...** సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన బాధిత మహిళలకు సత్వర న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. గృహహింస నిరోధక చట్టం ప్రకారం బాధిత మహిళలకు రావాల్సిన పరిహారాన్ని త్వరగా అందించాలని సఖి అడ్మిన్‌ను ఆదేశించారు. ఇప్పటివరకు నమోదు చేసిన డిఐఆర్‌లను తమకు సమర్పించాలన్నారు. సఖి కేంద్రంలో మహిళా సాధికారతను ప్రతిబింబించే పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. సఖి సేవలపై మహిళలు, యువతలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఆపద సమయంలో వీటి సేవలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. సఖి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, మెప్మా పిడి రవీందర్, డిఈఓ జనార్ధన్‌రావు, డిఎంహెచ్ఓ సుజాత, సఖి అడ్మిన్ లక్ష్మి, డిహెచ్ఈడబ్ల్యు కోఆర్డినేటర్ శ్రీలత, షీ టీం ఇన్‌స్పెక్టర్ శ్రీలత, అడ్వకేట్ తనుకు మహేషన తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



## సమ్మక్క సారలమ్మ చూపు ప్రజలకు కొండంత అండ



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** అడవి తల్లులైన సమ్మక్క సారలమ్మలను దర్శించుకుంటే అంతా మంచే జరుగుతుందని తల్లుల చూపు ప్రజలకు కొండంత అండని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన ఈ మేడారం జాతరను పురస్కరించుకొని బుధవారం సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో సమ్మక్క సారలమ్మ జాతర యొక్క విశిష్టతను తెలుపుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని, వారి సంప్రదాయం ప్రకారం ప్రతి రెండేళ్ల కోసారి ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, ఈ పూజలకు దేశ వ్యాప్తంగా భక్తులు వచ్చి, వారి మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవింద రాజులను గద్దెలకు తీసుకు రావడం తర్వాత వన ప్రవేశం చేయడం, కోరిన కోరికలు తీర్చుతారని, ప్రత్యేక పూజలతోపాటు ఎత్తు బంగారం చెల్లించుకుంటారని తెలిపారు. విద్యార్థులకు విద్యార్థి దశలోనే మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచేందుకు పాఠశాలలో అక్కడ జరిగే తతంగాన్ని విద్యార్థులచే నిర్వహించడం, వారికి విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనతోపాటు అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీకి నిధులు కేటాయించడంపై బీజేపీ శ్రేణుల సంబరాలు

- యూనివర్సిటీ వద్ద ప్రధాని మోడీ,
ఎంపీ బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయానికి ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షణ అభియాన్ పథకం కింద రూ.20 కోట్లు మంజూరైన సందర్భంగా బుధవారం కరీంనగర్ బీజేపీ అసెంబ్లీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. యూనివర్సిటీ వద్ద స్వీట్లు పంపిణీ చేసి, ప్రధానీ మోడీ, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. శాతవాహన యూనివర్సిటీని ఉన్నతంగా తీర్చిదిద్దడానికి మోడీ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టడమే కాకుండా, ప్రపంచంతోనే ఇక్కడి విద్యా వ్యవస్థ పోటీపడే విధంగా యూనివర్సిటీలను తీర్చిదిద్దుతున్న ఘనత మోడీ ప్రభుత్వందేనన్నారు. శాతవాహన యూనివర్సిటీకి రూ.20 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల యూనివర్సిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లు, లెక్చరర్లు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డి.శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా ఆఫీస్ ఇంచార్జి గుంజేటి శివకుమార్, జిల్లా అధికార ప్రతినిధి స్వామి, సుధాకర్ పటేల్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జాడి బాలరెడ్డి, జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, అవుదుర్తి శ్రీనివాస్, పాదం శివరాజ్, పర్వతం మల్లేశం, ఉప్పర్పల్లి శ్రీనివాస్, సంపత్, వేదం, మామిడి రమేష్, రవిందర్‌రెడ్డి, పాశం తిరుపతి, నరేందర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల, మేకల వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేసిన కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** బుధవారం బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని తెలంగాణ గొర్రెల, మేకల పెంపక వృత్తిదారుల సంఘ నాయకులు కలిసి గొర్ల కపరుల సమస్యలు, రెండో విడత నగదు బదిలీ, గొర్ల కాపర్లకు ఎక్స్‌గ్రేషియా, పెన్షన్, గొల్ల కురుమల సహకార సంఘాల అభివృద్ధి, పలు అంశాలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి, రెండో విడత నగదు బదిలీ విషయంపై ప్రభుత్వం చర్చిస్తుందని, త్వరలో నగదు బదిలీపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అలాగే ఎవరైనా డీడీలు వెనక్కి తీసుకునే వారు ఉంటే తీసుకోవచ్చు అని, మళ్లీ సమయానికి డీడీలు కట్టినప్పుడు మళ్లీ వారికి వర్తిస్తుందని తెలిపారు. మంత్రి కలిసిన వారిలో తెలంగాణ గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, కరీంనగర్ జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు సందబోయిన ప్రసాద్ యాదవ్, కన్వీనర్ రాధారావు కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాల సదన్, శిశుగృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. బాలికలు పాఠశాల నుండి రాగానే శుభ్రంగా ఉంచుకోవాలని, చదువులో రాణించాలని బాలికలను కోరారు. అలాగే బాలసదన్‌లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి తనిఖీలు నిర్వహించారు. తరువాత శిశు గృహాంను సందర్శించి వారికి అందిస్తున్న ఆహారాలను, తీసుకుంటున్న జాగ్రత్తల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి న్యాయపరమైన లేదా న్యా సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా బాల సదన్, శిశు గృహాలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీతో పాటు జిల్లా లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ తణుకు మహేష్, బాల సదన్, శిశు గృహ నిర్వాహకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి లైబ్రరీ నిరుద్యోగుల వినతి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో లైబ్రరీ నిరుద్యోగులు వారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. నూతన జాతీయ విద్య విధానం ప్రకారం ప్రతి ప్రభుత్వ,ప్రైవేట్ ఖచ్చితంగా గ్రంథపాలకులను నియమించాలి డిఎస్‌సిలో లైబ్రేరియన్ పోస్టులు కలిపి మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని లైబ్రేరియన్ నిరుద్యోగులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.



# బంజేరుపల్లి కుంటలో తుమ్మచెట్లు అమ్ముకున్నది ఎవరు..?

- వేలంపాట లేదు, అటవీశాఖ, వాల్టా అనుమతి లేదు
- సుందరగిరిలో ప్రభుత్వ సొమ్మును యథేచ్ఛగా వాడుకుంటున్న వైనం



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో పంచాయితీ అధికారి ఇష్టారాజ్యంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సుందరగిరి గ్రామపరిధిలోని బంజేరుపల్లి గ్రామ కుంటలో వందలాది తుమ్మ చెట్లు లక్షలాది రూపాయలకు, పబ్లిక్ వేలంపాట లేకుండా యథేచ్ఛగా అటవీశాఖ, వాల్టా అనుమతులను ఉల్లంఘించి ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకున్నట్లు సమాచారం. ఇట్టి విషయంపై సదరు పంచాయితీ అధికారిని ప్రభాతవార్త వివరణ కోరగా తుమ్మ చెట్లు అమ్ముకున్న విషయం తనకు తెలియదని, మాజీ సర్పంచ్, పాలక వర్గానికే తెలుసని, తనకేమి తెలియదని అంటున్నారు. ఇంతకు తుమ్మ చెట్లు అమ్మింది ఎంతకు ? డబ్బులు ఎవరి దగ్గర ఉన్నాయి ? ప్రభుత్వ ఖాతాలో ఎందుకు జమ చేయలేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. తుమ్మచెట్లపై వచ్చిన ఆదాయంపై కూడా క్లారిటీ లేకపోవడం దౌర్భాగ్యం. చెట్లు విక్రయించిన ప్రైవేట్ వ్యక్తి ఇచ్చే అమౌంట్ బహిరంగంగా వేరే విధంగా ఉంటుందని, గోప్యంగా వేరే విధంగా ఉండేలా జాగ్రత్తపడటం గమనార్హం. గ్రామపంచాయితీ కార్యాలయ పరిధిలోకి వచ్చే ఆదాయాలు సకాలంలో వసూలు చేసి ప్రభుత్వ ఖాతాలో జమ చేయాల్సి ఉండగా నిబంధనలను తుంగలోకి తొక్కి అట్టి డబ్బు స్వంతానికి వాడుకుంటున్న సదరు పంచాయితీ అధికారిని అడిగే వారే లేకపోవడం, స్థానిక కొంత మందిని పోగు చేసుకొని విషయాలను బయటకు రానివ్వకుండా సదరు పంచాయితీ అధికారి జాగ్రత్త పడుతున్నాడు. ఇప్పటికైనా తుమ్మ చెట్ల ద్వారా వచ్చిన డబ్బును, వారసంత ద్వారా వచ్చిన డబ్బుతో బాటు ఇతర డబ్బును కూడా ప్రభుత్వ ఖాతాలో జమ చేయని సదరు అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని లేదంటే త్వరలో పూర్తి ఆధారాలతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

## మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి : జెడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులైన యువతి, యువకులకు మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు వరకు డిఎస్సీపై నోరు ఎత్తడం లేదని తక్షణమే మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని జనతా దళ్ (సెక్యులర్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వద్దూరి వాసు బుధవారం హుజూరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేసారు. సంవత్సరాల తరబడి గత ప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతి, యువకులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని, ఏళ్ల గడుస్తున్నాయి కానీ, ఉద్యోగాలు రావడం లేదని, ఇప్పటికి కొంత మంది వయస్సు అయిపోయిందని వాసు ఆవేదన వ్యక్తం చేసారు. కొత్తగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఆ పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేవారికి వయోపరిమితి పెంచాలని రాష్ట్ర నేత వాసు వద్దూరి డిమాండ్ చేసారు. ఈ విలేకరుల సమావేశంలో బిసి సీనియర్ నాయకులు



సంద్యల వెంకన్న, తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి సమ్మయ్య, మహ్మద్ రియాజ్, ములుగూరి కొమురయ్య, తునికి మధుకర్, ముద్దమల్ల శంకర్, ఆకునూరి శంకర్, వెంకటేష్, సంపత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం




జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు) లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కుడిసియ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం వైద్య ఆరోగ్య సేవలు నిర్వహించారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ డిసీజెస్, వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద, డ్రై డే మీద అవగాహన కల్పించారు. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ హిమబిందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, సూపర్‌వైజర్ స్వరూప, ఆరోగ్య శాఖ సిబ్బంది మణెమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ ఏసిపి ని మర్యాదపూర్వకంగా కలిసిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్



జమ్మికుంట, ప్రభాత వార్త: ఇటీవల హుజూరాబాద్ ఏసిపిగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ జీ ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు బుధవారం ఏసిపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ జీ ని శాలువాతో సన్మానించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు విషయాలను ఏసిపి దృష్టికి తీసుకెళ్ళారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పలు వివాహ వేడుకలకు హజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జమ్మికుంట రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో బైక్ – సైకిల్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎదురెదురుగా వస్తున్న సైకిల్, హీరో ప్యాషన్ బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో జమ్మికుంట గణేష్ నగర్ కు చెందిన సైకిల్ పై వస్తున్న భామపల్లె నర్సయ్య(58) కాలుకి, చేతులకి గాయాలు అయ్యాయి. జమ్మికుంట సంజీవని హస్పటల్ లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. హీరో ప్యాషన్ బైక్ పై వస్తున్న జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లికి చెందిన దొడ్డే పరుశురాం (57) అనే వ్యక్తికి తలకి తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందారు. శవాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సమ్మక్క - సారలమ్మ గద్దెల వద్దకు తీసుకువెళ్ళిన పసుపు, కుంకుమ



కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండల కేంద్రంలో జరగబోయే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర తొలిరోజు ఘట్టం మొదలైంది. సమ్మక్క - సారలమ్మ తల్లుల గద్దెలకు పసుపు, కుంకుమ గ్రామంలోని దొరోరి గడ్డి వద్ద నుంచి కోయ పూజారులు, ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పసుపు, కుంకుమ బయలుదేరి తల్లులకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున నీటితో స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్ళతో ఊరేగింపుగా పసుపు, కుంకుమను తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అశోక్, మునిందర్, ప్రభాకర్, కుమార్, చిరంజీవి, పూజారులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



గొల్లపల్లి,ప్రభాతవార్త : విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన ఘటన గొల్లపల్లి మండలం శంకర్‌రావుపేట గ్రామంలో చోటే చేసుకుంది.గోలి చుక్కన్నకు చెందిన గెదెను రోజు లాగానే బుధవారం ఉదయం గేదెను విడిచిపెట్టగా మేత మేసుకుంటూ వెళ్లి గ్రామంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది.గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామంలో నడి ఊరిలో ట్రాన్స్ ఫర్మర్ క్రింద ఉండటం,దాని చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయకపోవడంతో గేదె మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.రూ.95 వేలు విలువ గల గేదె చనిపోయిందంటూ రైతు గోలి చుక్కన్న రోధించాడు.ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని చుక్కన్న ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

## దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి : రేణుక శివ కుమార్ గౌడ్



జమ్మికుంట, ప్రభాత వార్త: ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపడుతూ బోర్ వేస్తున్న జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ ను వార్డు ప్రజలు ఎదురు తిరిగి ప్రశ్నించినందుకు వారిపై ఇనుపరాడుతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కౌన్సిలర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు రేణుక శివ కుమార్ గౌడ్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని 3వ వార్డులో జరిగిన దాడిని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు రేణుక శివ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. తప్పు ఎవరూ చేసిన తప్పేనని దాడి జరిగిన ఘటనపై పార్టీలకు అతీతంగా పోలీసులు సమగ్ర విచారణ జరిపి దోషులు ఎవరైనా కఠినంగా శిక్షించాలని అన్నారు. దాడిలో గాయపడిన జమ్మికుంట పట్టణంలోని సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మర్రి మల్లిఖార్జున్ ను బుధవారం వారు పరామర్శించి మీకు అండగా మేము ఉంటామని ధైర్యం చెప్పారు.

## వీణవంక మండలంలో గద్దెకు సారలమ్మ



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని చల్లూరు, కోర్కల్, పోతిరెడ్డిపల్లి, గంగారం గ్రామాల్లో బుధవారం ఆయా గ్రామాల్లోని పొలిమేర్లలో గల చిలకల గుట్ట చెట్ల పొదల నుండి కోయా పూజారుల మంత్రోశ్చరణలతో పాటు డప్పుచప్పుళ్ళ మధ్య సారలమ్మను శివసత్తుల పూనకాలు ఊరేగింపుతో గ్రామ శివర్లో గల గద్దెలపై పూజారులు సారలమ్మను తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో వీణవంక జాతర కమిటీ చైర్మన్ పాడి రామకృష్ణారెడ్డి, వీణవంక జాతర కమిటీ ధర్మకర్త పాడి ఉదయనందన్ రెడ్డి, చల్లూరు చైర్మన్ గడ్డం కుమార్, కోర్కల్ చైర్మన్ కర్ర వినయ్ రెడ్డి, పోతిరెడ్డిపల్లి చైర్మన్ పరిపాటి గోపాల్ రెడ్డితో పాటు కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల నేతల పాల్గొన్నారు.




# పెద్దపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్‌లో అగ్ని ప్రమాదం

- మంటలను ఆర్పి, భారీ నష్టం వాటిల్లకుండా కాపాడిన పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బంది

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణం హనుమాన్ నగర్‌లో ఒక ఇంటికి అగ్ని ప్రమాదం సంభవించిందని, భారీ నష్టం వాటిల్లకుండా మంటలను పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బంది ఆర్పడం జరిగిందని పెద్దపల్లి అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలో హనుమాన్ నగర్‌లో గల ఒక గూన ఇంటికి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంబంధించిందనే విషయం మంథని శ్రీనివాస్ ద్వారా సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి వెళ్లి భారీ మంటలను అదుపు చేసి, పక్కనే గల రెండు రూములకు ప్రమాదం సంభవించకుండా, భారీ నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. సుమారు గంట పాటు శ్రమించి, అగ్నిమాపక సిబ్బంది పూర్తిగా మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అగ్ని ప్రమాదం విస్తృతం కాకుండా నియంత్రించడం జరిగింది. అగ్ని ప్రమాదంలో సుమారు 4లక్షల 50వేల రూపాయల నష్టం వాటిల్లినట్లు ఆ ఇంటిలో అద్దెకు ఉంటున్న ధారవేణి రవి, దర్శనాల సంజీవ్ తెలిపారు. అగ్ని ప్రమాదంలో దారవేని రవికి సంబంధించిన నిత్యవసర వస్తువులు, బంగారం, వెండి, గ్యాస్ సిలిండర్ సర్టిఫికేట్స్, బట్టలు, కొంత నగదు, దర్శనాల సంజీవ్‌కు సంబంధించి టివి, బట్టలు, ఇతర వస్తువులు కాలిపోయి నష్టం వాటిల్లిందని తెలిపారు. పెద్దపల్లి అగ్ని మాపక సిబ్బంది సమయానికి



స్పందించి, మంటలు విస్తరించకుండా అదుపు చేయడం ద్వారా దాదాపు ఆరు లక్షల రూపాయల నష్టం వాటిల్లకుండా కాపాడటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి అగ్ని మాపక సిబ్బంది మహమ్మద్ సిరాజుద్దీన్, పి.చంద్రయ్య, కె.శ్రీనివాస్, పి.నరేందర్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల శ్రమదానం

- మహాశివరాత్రి జాతర మహోత్సవానికి రోడ్డు పనులు ప్రారంభం

చందుర్తి, ప్రభాతవార్త.

మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం చందుర్తి-మోత్కురావుపేట గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలోని రహదారికి రాకపోకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం శ్రమదానంతో పనులు చేపట్టారు. మహాశివరాత్రి జాతరకు జగిత్యాల జిల్లాకు చెందిన మేడిపల్లి,చ బీమారం మండల ప్రజలు చందుర్తి మండలం మీదుగా వెళ్లేందుకు వీలుగా సౌకర్యార్థం చందుర్తి-మోత్కురావుపేట గ్రామాల



మధ్య అటవీ ప్రాంతంలోని రహదారి మరమ్మత్తుకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు దాతల సహాయంతో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు జెసిబి మిషన్‌తో పనులు ప్రారంభించారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి జాతర మహోత్సవానికి తాత్కలిక రోడ్డు మరమ్మత్తులు చేసేవారని, గత ప్రభుత్వం రోడ్డు పనులను మరిచిపోయిందని, అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చందుర్తి-మోత్కురావుపేట రహదారి నిర్మాణంపై ప్రస్తావించగా, స్పందించారని, అటవీ శాఖ అనుమతితో ప్రభుత్వ నిధులతో పక్కా రోడ్డు నిర్మిస్తుందని చందుర్తి జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, పులి సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలో బండపల్లి, సనుగుల, జోగాపూర్, మర్రిగడ్డ, నర్సింగాపూర్, చందుర్తి గ్రామాల్లో జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జోగాపూర్ గ్రామానికి చెందిన కో ఆప్షన్ సభ్యులు మ్యాకల పర్శ రాములు బుధవారం పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, ఇతర పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి, ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి సత్తయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనిల్ కుమార్ యాదవ్‌ను కలిసిన నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నవీన్

చందుర్తి, ప్రభాతవార్త.



రాజ్య సభ సభ్యులుగా ఎంపికైన రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్‌ను వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు న్యాత నవీన్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ప్రసాదాలు అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ అనిల్ కుమార్ యాదవ్ తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, ప్రస్తుతం సికింద్రబాద్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించి, రాజ్య సభకు ఎంపిక అవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## నీరుకుళ్ల గద్దెపై కొలువు దీరిన సారలమ్మ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని నీరుకుళ్ల దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు. నీరుకుళ్ల సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో కోయ పూజారులు గుట్ట నుంచి డప్పుచప్పుల్లతో నృత్యాలు చేస్తూ గద్దె వద్దకు సార్లమ్మను శివసత్తుల మధ్య గౌరవంగా తీసుకు వచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సారలమ్మను సుల్తానాబాద్ తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి దర్శించుకొని, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్, ఈవో శంకర్‌మాట్లాడుతూ నీరుకుళ్ల మినీ మేడారంగా పిలిచే నీరుకుళ్ల సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, దాదాపు ఆరు లక్షల మంది భక్తులు వస్తారని అంచనాతో భారీ ఏర్పాట్లు చేశామని అన్నారు. సారలమ్మ గద్దె వద్దకు రాగానే శివసత్తులు పూనకాలతో ఊగుతూ, సార్లమ్మను భక్తులు దర్శించుకొని, మొక్కులు అప్పజెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ జగదీష్ ఆధ్వర్యంలో ఎస్ఐ విజయేందర్, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రాజన్నను దర్శించుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని, గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా, పర్యవేక్షకులు శంకర్ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
- ప్రభుత్వ బాలుర కాలేజీ ఫేర్వెల్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన ఫేర్వెల్ డే వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిమల్ని ఈ రోజు ఈ కార్యక్రమంలో చూస్తూ ఉంటే నా గత జ్ఞాపకాలు విద్యార్థి దశలో జరిగిన అనుభవాలు గుర్తుకు వస్తున్నాయని, ప్రతి ఒక్క విద్యార్థి విద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించిన అనంతరం ఉన్నతమైన లక్ష్యం సాధించే దిశగా అవిశ్రాంత ప్రయత్నం చేస్తూనే ఉండాలని, ఎప్పటికప్పుడు నాలెడ్జ్‌ని పెంపొందించుకోవాలని, ల ఆకాంక్ష నెరవేరు తుందని, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని, దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలేజ్ విద్యార్థులతోపాటు అధ్యాపకులు, ప్రిన్సిపాల్, కార్పోరేటర్లు, ప్రముఖ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.

## వేములవాడ పట్టణంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేములవాడ, ప్రభాతవార్త.

మహాశివరాత్రి జాతర నేపథ్యంలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా నేడు వేములవాడ పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. పట్టణంలోని చెక్కపల్లి రోడ్డు, భగవంతరావు నగర్, కాలేజీ రోడ్డు, శ్యామకుంట, బద్ది పోచమ్మ ఏరియా, టెంపుల్ ఏరియా, కట్టు కాల్వ, కోరుట్ల బస్టాప్, మల్లారం రోడ్డు, సాయి నగర్, మార్కండేయనగర్‌లో ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అన్నారు. పట్టణ ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## షాపింగ్ కాంప్లెక్స్ లీజుదారులతో సమావేశం నిర్వహించిన ఆర్డీఓ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) ఆధ్వర్యంలో ఉన్న 26 షాపులతో కూడిన షాపింగ్ కాంప్లెక్స్ లీజు దారులతో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సిహెచ్.మధుమోహన్ బుధవారం కళాశాలలో రివ్యూ నిర్వహించారు. 2024 మార్చి 31తో షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న 26 షాపులకు లీజు గడువు ముగుస్తున్న నేపథ్యంలో, లీజు కొనసాగింపు, అద్దె చెల్లింపు, తదితర అంశాలపై లీజు దారులతో నిర్వహించిన సమావేశంలో చర్చించడం జరిగింది. త్వరలోనే 26 షాపుల లీజుపై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, 17 మంది షాప్ లీజుదారులు, లెక్చరర్స్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# రాష్ట్రస్థాయి గణిత పోటీలలో వీణాధరి విద్యార్థుల సత్తా

**- ప్రతియేటా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు**
**- కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్**



చొప్పదండి ప్రభాతవార్త:
రాష్ట్రస్థాయి గణిత ప్రతిభ పాటవ పోటీలలో పట్టణంలోని వీణాదరి ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ సత్తాను చాటుతూ ప్రతియేటా రాష్ట్రస్థాయిలో ర్యాంకులను సాధిస్తున్నారు. ఈ మేరకు భారత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి గణిత, సైన్స్ ప్రతిభ పాటవ పోటీలలో అసాదారణ ప్రతిబను కనబర్చి రాష్ట్రస్థాయిలో నాల్గవ ర్యాంకు కైవసం చేసుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఎనిమిదవ తరగతి విద్యార్థి కూన సాత్విక్ రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించగా, 3వ తరగతి విద్యార్థి అనుమండ్ల నైనిషా, జాతరగొండ సాక్షిత్ జిల్లా స్థాయిలో 2,3 ర్యాంకులు సాధించారు. అలాగే 10వ తరగతి విద్యార్థి జి. శ్రేయ, 7వ తరగతి విద్యార్థి వై. రంజిత్‌కుమార్, 6వ తరగతి విద్యార్థి ఇ. సంతోష్, 4వతరగతి విద్యార్థులు ఎం. శ్రేయన్స్, దీక్షితులు జిల్లా స్థాయిలో ప్రోత్సహక బహుమతులను అందుకున్నారు. వీరికి హైద్రాబాద్‌లో రవీంద్రబారతి ఆడిటోరియంలో ఆవార్డులను ప్రధానం చేశారు. విద్యార్థులకుమాజీ ఐ ఎ ఎస్ అధికారి లోక్ సత్తా పార్టీ జాతీయ కన్వీనర్ జయప్రకాష్ నారాయణ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను అభినందించి ఆయన మాట్లాడారు. శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించే గణిత సైన్స్ ప్రతిభ పాటవ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతియేటా పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థిని అన్ని రంగాలలో నైపుణ్యులుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా కృషి చేస్తున్నమని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పూర్తి సహకారాన్ని అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# చొప్పదండి వార్త



## సాంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం సమ్మక్క-సారక్క

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతి సంప్రదాయాలకు నిలువేత్తు నిదర్శనంగా సమ్మక్క-సారక్క జాతర మహోత్సవం నిలుస్తుందని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని హనుమాన్ దేవాలయం నుండి సమ్మక్క గద్దెల వరకు నిర్వహించే శోభయాత్రను ఆయన కమిటి సభ్యులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. శోభయాత్ర పట్టణంలోని పురవీదులగుండా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మంద అంజయ్య, చీకట్ల లచ్చయ్య, సంబోజి సునిల్, గుర్రం రమేష్ గౌడ్, పురం రాజేశం, కడారి శంకర్, పలువురు జాతర కమిటి సభ్యులు పాల్గోన్నారు.

## వైభవంగా సమ్మక్కసారలమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభం



ధర్మపురి, ప్రభాతవార్త :
ధర్మపురి పట్టణ శివారులో బుధవారం సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ఈనెల 21 నుండి 23 వరకు 3 రోజులు జాతర ఉత్సవాలను నిర్వహిస్తుండగా భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు నిర్వహించారు. జాతర ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు సారలమ్మ గద్దెకు చేరగా పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు జాతర ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు.

## ప్రారంభమైన సమ్మక్క-సారలమ్మ జాతర



గొల్లపల్లి, ప్రభాతవార్త :
గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ ఎక్కలదేవి గుట్టవద్ద నిర్వహిస్తున్న సమ్మక్క, సారలమ్మల జాతర ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. జాతర ఉత్సవాలలో భాగంగా గ్రామస్తులు, భక్తులు డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు మంగళ హారతులతో రాగా పూజారి లక్ష్మణ్ కంకవనాన్ని తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టించారు. ప్రతిష్టను తిలకించడానికి చుట్టు ప్రక్కల గ్రామస్తులు స్థానికులు అధిక సంఖ్యలో హాజర య్యారు. జాతర స్థలం కోలాహాలంగా మారింది. కమిటీ సభ్యులు గందె భాస్కర్, చేన రాములు, అల్లాడి సత్తయ్య, గందె పరందాములు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 6న లోకయుక్తలో బుగ్గారం పంచాయతీ

**తుది విచారణ కొరకు నోటీసులు జారీ చేసిన లోకాయుక్త రిజిస్ట్రర్**



బుగ్గారం, ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా ఉన్నతాధికారుల మీద చేసిన పిర్యాదు మేరకు లోకాయుక్తలో జూన్ 6న విచారణ జరుగనున్నట్లు జారీ చేసిన నోటీసులు బుధవారం పిర్యాదు దారునికి అందాయి. బుగ్గారం గ్రామ పంచాయతీ నిదుల దుర్వినియోగంపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, పలు ఆరోపణలతో అదే గ్రామానికి చెందిన చుక్క గంగారెడ్డి గతంలో లోకాయుక్తకు పిర్యాదు చేశారు. ఇప్పటికే పలు సార్లు విచారణ జరిపిన లోకాయుక్త జూన్ 6న తుది విచారణ జరుపనున్నామని నోటీసులు జారీ చేసింది.

## పొలాస దేవాలయంలో మహా శివరాత్రి టెండర్లు

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :
పొలాస గ్రామంలోలో గల శ్రీ పొలస్తేశ్వర స్వామి దేవాలయంలో 07/03/2024 నుండి 09/03/2024 జరుగబోయే మహా శివరాత్రి జాతరకు సంబంధించి దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం మూడు రోజుల జాతర సమయంలో లడ్డు, పులిహోర ప్రసాదం తయారీ అమ్ముకొనుట హక్కు కొబ్బరికాయలు, పూజ సామాగ్రి కూల్ డ్రిక్స్ అమ్ముకొనుట హక్కు కోసం 28/02/2024 రోజున సమయం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఒక ప్రకటనలో ఈవో పి. వేణుగోపాల్ తెలిపారు. ఇట్టి వేలం పాటలో పాల్గొన దలచిన వారు లడ్డు పులిహోర హక్కు కోసం రూ.15000 కొబ్బరికాయల అమ్ముకొనుట హక్కు కోసం 10 వేలు ధరవత్తు సొమ్ము చెల్లించవలసి ఉంటుంది అని ఈవో తెలిపారు.

## మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యత

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి**



గంభీరావుపేట, ప్రభాతవార్త:
ప్రపంచంలోని విభిన్న జాతుల సంస్కృతులు మాతృభాష ద్వారానే పరిరక్షించబడుతాయని, మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యతని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవంగా జరుపుకోవాలని యునెస్కో ప్రకటించడం జరిగిందన్నారు. బంగ్లాదేశ్‌లో బెంగాలీ భాష పరిరక్షణ కోసం చేసిన ఉద్యమానికి ప్రతీకగా 2000 సంవత్సరం నుండి ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. మన మాతృభాషయిన తెలుగును పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు తెలుగు అధ్యాపకులు ఉమా రాణి, సీనియర్ అధ్యాపకులు శ్రీవల్లి, అంజనేయులు, ధర్మపురి, శ్రవణ్‌కుమార్, మనోహార్, కృష్ణప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సు

**ఎస్సై ఉమాసాగర్**

వెల్గటూర్, ప్రభాతవార్త :
వెల్గటూర్ మండల కేంద్రంలో మహాత్మా జ్యోతి రావుపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో రెండు రోజుల క్రితం ఒక విద్యార్థిపై తోటి విద్యార్థులు చితకబాదిన సంఘటన పాఠశాలలో జరిగింది. ఇట్టి దాడి దృశ్య బుధవారం స్థానిక ఎస్సై ఉమాసాగర్ పాఠశాలలో ఉన్నటువంటి మిగితా విద్యార్థులు అందరికీ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై



మాట్లాడుతూ విద్యార్థులు అనవసరమైన గొడవలలో తలదూర్చి వారి భవిష్యత్తును పాడు చేసుకోకుండా తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేసే దిశగా కష్టపడి చదివి, తోటి విద్యార్థులు అందరూ స్నేహపూర్వకంగా మెలగాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది, పోలీస్‌సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరుట్ల ఎంవీఐగా శ్రీనివాస్

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల ఆర్టీఓ కార్యాలయంలో నూతన ఎంవీఐగా ఎం. శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. శ్రీనివాస్ గతంలో కొత్తగూడెం ఎంవీఐగా పనిచేసి కోరుట్లకు రాగా, కోరుట్లలో ఎంవీఐగా పనిచేసిన రంజిత్‌కుమార్ మంచిర్యాల్‌కు బదిలీపై వెళ్లారు.

**ఎంవీఐకు సన్మానం**

నూతనంగా ఎంవీఐగా బాధ్యతలు స్వీకిరించిన శ్రీనివాస్‌ను కోరుట్ల లారీ అసోసియేషన్ అ ధ్యక్షుడు ఎండి. అన్వర్, సభ్యులు వాజిద్, ఆనంద్, అహ్మద్, ఆరీఫ్, ముజహార్, ఓమేర్‌లు పుష్పగుచ్చం అందజేశారు.

## బడుగుల లింగయ్య యాదవ్‌ను చర్చి పండుగకు ఆహ్వానించిన చర్చి పెద్దలు

కేతేపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో ఈనెల 23,24 తేదీలలో జరిగే చర్చి పండుగకు ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఎంపి మరియు సూర్యాపేట జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్‌ను చర్చి పెద్దలు ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కేతేపల్లి మండల మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్‌యాదవ్, జయరాజు, అనిల్ తదితరులు ఉన్నారు.

## నేడు కొండమల్లేపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కొండమల్లేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల నిమిత్తం మల్లేపల్లి సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అయ్యే గ్రామాలకు గురువారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, ఇట్టి విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించగలరని ఏఈ దేవోజీ నాయక్ తెలిపారు.

## చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ

కట్టంగూర్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



ప్రాథమిక పాఠశాల అంబేద్కర్‌నగర్ నందు బుధవారం స్థానిక స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారిగా ఊట్కూరి వరుణ్ సాయి, మండల విద్యాధికారిగా మైనం బిందు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఊట్కూరి హరిణిలు వ్యవహరించారు. మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులే ఒక్కరోజు ఉపాధ్యాయులైన వేళ ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులై బోధించిన వేళ వారి తల్లిదండ్రులు సంతోషమును వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ మాజీ చైర్మన్ మేడి శంకర్, ప్రధానోపాధ్యాయురాలు నాయిని ఇందిరాదేవి, ఉపాధ్యాయులు ఎస్.స్వరూపారాణి, యస్.రవికుమార్, ఆర్.భార్గవి, రత్నం వీరమ్మలు పాల్గొన్నారు.

## మహిళ కనుబడుటలేదు

గుర్రంపోడ్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



బొడ్డు కిరణ్ తేనేపల్లి గ్రామం గుర్రంపోడ్ మండలానికి చెందిన వ్యక్తి తన భార్య అయిన బొడ్డు సుభద్ర, భర్త కిరణ్, వయస్సు 32, వృత్తి వ్యవసాయం, స్వగ్రామం తేనేపల్లి నుంచి తేది 1.2.2024 మధ్యాహ్నం సుమారు 1 గంటల తనతో గొడవ పడి ఇంటి నుంచి వెళ్లిపోగా చుట్టుప్రక్కల మరియు బంధువుల ఇండ్లలో వెతికి ఆచూకి లభ్యం కాకపోవడంతో బుధవారం గుర్రంపోడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ శివప్రసాద్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులుగా విడిపోయి... ప్రయోజకులై కలిసి

### సుమారు 50ఏళ్ళ తర్వాత ఒక్కచోట చేరి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:

ఒకటి రెండేళ్ళ తరువాత కలిస్తేనే అమ్మో అంటూ ఆత్మీయ ఆలింగనం చేసుకుంటాం. అదే 50ఏళ్ళ తర్వాత కలిస్తే.. ఆ అనుభూతిని మాటల్లో వర్ణించలేం. అలాంటి అనుభూతికి లోనయ్యారు చిట్యాల మండల గుండ్రాంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 1975 76 విద్యా సంవత్సరంలో ఏడో తరగతి చదువుకున్న విద్యార్థులు హైద్రాబాద్ లోని ఓ రెస్టారెంట్‌లో అదే బ్యాచ్‌కు చెందిన ప్రవాస భారతీయుడు నక్కిర్తి రామావారి ఆధ్వర్యంలో బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతులు తీర్చిదిద్దిన గురువులు దామోదర్‌రెడ్డి, బాతరాజు ఆగయ్య, నారాయణ, వీరారెడ్డి, ప్రతాప్‌రెడ్డిలను శాలువాలు కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. నూతన వస్త్రాలను బహుకరించారు. సుమారు ఐదు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత తోటి మిత్రులను కలుసుకొని ఉబ్బితబ్బిబ్బయ్యారు. అలనాటి మధుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.



భవిష్యత్తులో తరచూ కలుసుకోవాలని ఒకరికొకరు చేదోడు వాదోడుగా ఉందామని నిర్ణయించుకున్నారు. సీనియర్ పాత్రికేయులు, పూర్వ విద్యార్థి మిద్దెల మల్లేషం గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రామన్నపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ, ఉమారాణి, గుండూరి మురళి, ఉమ, కాటేపల్లి ఉపేందర్ శర్మ, భీమిడి భూపాల్‌రెడ్డి, పోల్‌రెడ్డి వినోద్‌రెడ్డి, అనుముల కాశయ్య, మంచికంటి రమేష్‌గుప్త, అనంతరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విపంచి ఫౌండేషన్‌కు పుస్తకాలు వితరణ

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల ఏర్పాటే లక్ష్యంగా ఉద్యమిస్తున్న చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్‌కు బుధవారం హైద్రాబాద్ బుక్ ఫెయిర్ ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు ఉపాధ్యాక్షులు నారాయణరెడ్డి సుమారు 200 పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక విప్లవం విస్తృతంగా ఉన్న ఈరోజుల్లో పుస్తకాలు చదివే అలవాటు ప్రోత్సహించేందుకు గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు విపంచి ఫౌండేషన్ కృషి చేయడం అభినందనీయమన్నారు. అలాగే శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రంథాలయాల ఏర్పాటుకు పుస్తకాలు విరాళంగా ఇవ్వడం పట్ల బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్, హైద్రాబాద్ బుక్‌ఫెయిర్ కమిటి సభ్యులకు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ ట్రస్టీ అనుముల అక్షయ, బుక్‌ఫెయిర్ ఉపాధ్యక్షులు కోయ చంద్రమోహన్, సంయుక్త కార్యదర్శి డి. శోభన్‌బాబు, కమిటి సభ్యులు బాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచం మాతృభాషా దినోత్సవ వేడుకలు

కట్టంగూర్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్‌లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ మాతృభాష దినోత్సవ సందర్భంగా బాల బాలికల కవి సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఆవరణను ముగ్గులతో తోరణాలతో సుందరంగా అలంకరించారు. బాలబాలికలు సాంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా మండల విద్యాధి కారి మేక నాగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో యంఈఓ మాట్లాడుతూ తల్లి ఒడే బిడ్డకు తొలిబడని. తన తల్లిని ఎవరూ చెప్పకుండానే అమ్మా అని బిడ్డ ఎలా పిలుస్తాడో.. మాతృభాష కూడా అంతే సహజంగా అబ్బుతుందని అప్రయత్నంగా వస్తుందని అమ్మ మాటే మాతృ భాష అని అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య మాట్లాడుతూ జీవితంలో ఉన్నతి కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పు లేదు. అయితే వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసు కోవాలని మాతృభాషను పరిరక్షించుకోవాలి. ఈ కర్తవ్యాన్ని గుర్తుచేసేందుకే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఏటా నిర్వహిస్తున్నారు. అమ్మ ప్రేమలా స్వచ్ఛమైనది మన మాతృభాషఅనితెలుగు మాతృభాష అమృతం కంటే తీయనైనదన్నారు. ఈ కార్యక్రమం తెలుగు ఉపాధ్యాయులు మహమ్మద్ అబ్దుల్ గఫూర్, చిన్ని శ్రీనివాస్,చిన్న చంద్రయ్య, నర్సింహారెడ్డి, రాజేందర్, లోహిత్, యాదగిరి, మేడి శ్రీనివాస్, ఉపాధ్యాయనీయులు సునందా, మేరీ, సూజాత, పద్మావతి, పద్మజా, బి.నీరజా,సునీత,రోహిణి, యాదమ్మ, సిఆర్పీలు పోలగోని రవికుమార్, పోలగోని లింగయ్య పాల్గొన్నారు.

# పలువురి కుటుంబాలకు ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

కట్టంగూర్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త

మండలంలోని పలువురి కుటుంబాలను బుధవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పరామర్శించారు. మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామానికి చెందిన నిమ్మనగోటి పరమేష్ కుమారుడు అనారోగ్యంతో మరణించగా వారి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా దుగినవెల్లి గ్రామానికి చెందిన గుండోజు రాములు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు దుగినవెల్లి గ్రామానికి చెందిన వనం రాంబాబు మాతృమూర్తి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి,మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, సుంకరబోయిన వెంకన్న, పాలిశెట్టి వెంకటేశ్వర్లు, మిట్టపల్లి శివశంకర్, గద్దపాటి దానయ్య,ఊట్కూరి యాదగిరి, నిమ్మనగోటి లింగస్వామి, గోశిక అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో
# జాతీయ రహదారిగా మారనున్న పెద్దపల్లి-కాటారం రహదారి




### - శరవేగంగా అభివృద్ధి చెందనున్న మంథని

**మంథని - ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన నాటినుండి మంథని నియోజకవర్గం అభివృద్ధిలో పరు గులు పెడుతుంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రిగా శ్రీధర్‌బాబు బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే మంథని నియోజవర్గంపైన ప్రత్యేక దృష్టి సారించటంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. దీనిలోభాగంగానే రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారుల ప్రతిపాదనలో పెద్దపల్లి నుండి కాటారం వరకు ఉన్న రహదారిని జాతీయ రహదారిగా మార్చాలని నిర్ణయించి కేంద్ర మంత్రి గడ్కారీ ద్వార ఆమోదించుకోవటంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందేఅవకాశం ఉంది. పెద్దపల్లి నుండి కాటారం వరకు 66 కిలో మీటర్ల వరకు జాతీయ రహదారిగా ఏర్పాటు కావటంతో ఈ రోడ్డు నాలుగులైన్ల రహదారిగా మారనున్నది.ఇప్పటికే నాలుగులైన్ల రహదారి పనులు ప్రారంభం కావటంతో పాటు జాతీయ రహదారిగా మారటంతో నిధులు మరిన్ని మంజూరు కానున్నాయి. మంథని నియోజజకవర్గం ప్రారంభం నుండి కాటారం వరకు జాతీయ రహదారి గా మారటంతోపాటు అటు భూపాలపల్లి నుండి కాళేశ్వరం అంతరాష్ట్ర వంతెన వరకు జాతీయ రహదారి ఉండటంతో నియోజక వర్గంలోని ప్రధాన రహదారి అంతా జాతీయ రహదారిగా మారనున్నది. పెద్దపల్లి నుండి కాటారం వరకు ఉన్న66 కిలోమీటర్ల రోడ్డు ను జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయాలని దీనిని ఐఆర్‌ఐ నిదుల ద్వార పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం ప్రతిపాదనలు పెట్టడటం వెనుక మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవ ఉంది. ఎన్నికల సమయంలో రాష్ట్రంలోకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మంథని నియోజవర్గమును మరో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లా నియోజక వర్గాల మాదిరిగా అభివృద్ధి చేస్తానని చెప్పిన మంత్రి శ్రీధర్‌బాబు ప్రస్తుతం దానిని అమలు చేసే కార్యక్రమంలో ఉన్నారు. అంతేకాకుండా మంథని నియోజకవర్గం కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి భవనాన్ని నిర్మించాలని తలపెట్టి స్థలపరిశీలన సైతం పూర్తి చేయటం జరిగింది. ఎన్ఆర్‌ఈజిఎస్ పథకం కింద సిసి రోడ్ల నిర్మాణానికి రూ.33కోట్ల నిధులు మంజూరు చేయించిన ఘనత మంత్రి శ్రీధర్ బాబుకు దక్కింది. మంథని నియోజకవర్గం రానున్న 5సంవత్సరాల్లో గజ్వేల్, సిరిసిల్లా, సిద్దిపేట నియోజకవర్గాలను తలదన్నే విధంగా అభివృద్ధి జరుగుతుందని నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు.



### జాతీయ రహదారితో మంథని మరింత అభివృద్ధి

### - డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్

పెద్దపల్లి నుండి కాటారం వరకు మంథని మీదుగా 66 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారి నిర్మాణానికి ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిన జాబితాలో చేర్చటంతో జాతీయ రహదారి నిర్మాణంతో మంథని నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని డిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్ ఇనుముల సతీష్ అన్నారు. మంథని నియోజకవర్గంలో జాతీయ రహదారి నిర్మాణంతో రియల్ ఎస్టేట్ రంగం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని అదేవిధంగా పరిశ్రమలు పెట్టుబడులు కూడ పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తారన్నారు. ఒక పక్క జాతీయ రహదారి మరో పక్క గ్రీన్‌ఫీట్లు హైవే నిర్మాణాలతో మంథని నియోజకవర్గం మరో సిరిసిల్లా,గజ్వేల్, సిద్దిపేట మాదిరిగా అభివృద్ధి చెందనున్నదని ఆయన అన్నారు. పెద్దపల్లి నుండి కాటారం వరకు 66 కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్రం నుండి ఐఆర్‌ఐ నిదులను తీసుకరావటంలో కీలక భూమికపోషించిన మంత్రి శ్రీదర్‌బాబుకు ఆతయన కృతజ్ఞతలు తెలిపారు.

# మంథని వార్త

## బస్తీ దవాఖానాల ఏర్పాటుతో ప్రజలకు చేరువ కానున్న ప్రభుత్వవైద్యం

### - మంథనిలో రెండు బస్తీ దవాఖానాలు మంజూరు

మంథని - ప్రభాతవార్త; ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేపట్టుతున్న చర్యల్లో భాగంగా మంథని పట్టణానికి రెండు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలనే మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఇక్కడ బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మంథని మున్సిపల్ పరిధి శ్రీరాంనగర్, కూచ్‌రాజ్‌పల్లి, గంగాపురి, బోయినిపేట, గొల్లగూడెం, శ్రీపాదకాలనీలు పట్టణానికి దూరంగా ఉన్నాయి. బస్తీ దవాఖానాలు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే బాగుంటుదని ప్రజలు కోరుకుంటున్నారు. గంగాపురి నుండి శ్రీరాంనగర్ వరకు ఒక బస్తీ దవాఖానా ఏర్పాటు చేసేవిధంగా మున్సిపల్ కమీషనర్ మల్లికార్జునస్వామి తగు విధంగా భవనాన్ని పరిశీలిస్తున్నారు. అదేవిధంగా బోయినిపేట, శ్రీపాదకాలనీలో ఒకటి బస్తీ దవాఖానా ఏర్పాటు చేయటానికి భవనాన్ని చూస్తున్నారు. బస్తీ దవాఖానాలతో ప్రజల వద్దకు వైద్యం మరింత చేరువ కానున్నది. ఇటీవల మంథనిలో కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్ పర్యటించిన సమయంలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయటానికి రెండు భవనాలు చూడాలని డిప్యూటీ డిఎంహెచ్‌వోను ఆదేశించారు. దీనిలో భాగంగా మునిస్పల్ కమీషనర్ తో కలసి అనువైన చోట్లలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

## గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - ఎంపిపి కొండ శంకర్



మంథని రూరల్ - ప్రభాతవార్త ; గ్రామాల అభివృద్ధి ద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని దీనిలో భాగంగానే మంథని మండలానికి సిసి రోడ్ల నిర్మాణానికి రూ..7.57కోట్లు రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు మంజూరు చేయించారని మంథని ఎంపిపి కొండ శంకర్ అన్నారు. బుధవారం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో మంజూరైన నిదులతో సిసి రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని గొర్రె శ్రీనివాస్‌ఇంటి నుండి మెడవాగు వరకు రూ.20లక్షలతో మెటల్‌రోడ్డు, అదేవిధంగా మెతుకూరి సత్తయ్య ఇంటి నుండి బండిలింగయ్య ఫీల్డు వరకు రూ.20లక్షలతో మెటల్‌రోడ్డు పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ఏజెండా అని అదేవిదంగా మంత్రి శ్రీధర్‌బాబు పేద బడుగు వర్గాల అభివృద్ధికోసం నిరంతరం కృషిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ చెన్నవేన సదానందం, ఎంపిటిసి పెండ్రి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీసెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, నాయకులు బొడ్డు శ్రీనివాస్, మంథిన శ్రీనివాస్, బూడిద రమేష్, సోషల్ మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దెకు చేరుకున్న సారలమ్మ
## నేడు రానున్న సమ్మక్క

### మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు
### జాతర వద్ద భారీ ఏర్పాట్లు

**మానకొండూర్, ప్రభాతవార్త :** రెండేళ్లకు ఒక్కసారి జరుగనున్న (వనదేవతల)సమ్మక్క-సారలమ్మ జాతర అత్యంత వైభవంగా కన్నుల పండువగా బుధవారం మండల పరిధిలోని వేగురుపల్లి-నీరుకుల్ల, కొండపల్కల, దేవంపల్లి, లింగాపూర్ గ్రామాలలో ప్రారంభమైంది. వేగురుపల్లి, నీరుకుల్ల జాతర కమిటీ అధ్యక్షుడు చర్లపల్లి నరసయ్యగౌడ్, లింగాపూర్‌లో పొలసాని దేవేందర్‌రావు, దేవంలపల్లి, కొండపలకల జాతర కమిటీ ఆధ్వర్యంలో సారలమ్మను వన ప్రాంతంలో నుండి కోయ పూజారులు ప్రత్యేక పూజలు చేపట్టి డప్పు చప్పుళ్లతో పోలీస్ బందోబస్తు మధ్య గద్దెకు చేరుకుంది. నాలుగు రోజులపాటు కొనసాగనున్న జాతరకు ఆయా గ్రామాలలో నుండి వచ్చే భక్తుల సౌకర్యం కోసం దేవాలయ చైర్మన్, కమిటీ ఆధ్వర్యంలో తాగునీరు, వైద్య శిభిరం, పోలీస్ కంట్రోల్ రూమ్, స్నానాల ఘట్టాలు, విద్యుత్ దీపాలు పలుభారీ ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రం నుండి జాతరకు కుటుంబ సభ్యులతో కలిసి పలు వాహనాలలో తరలివస్తున్నారు. సారలమ్మ గద్దెకు చేరుకోవడంతో భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. కోరిన కోరికలను తీర్చే మహిమ గల్ల వనదేవతలు సమ్మక్క సారలమ్మని భక్తులు విశ్వనీయ నమ్మకం. గురువారం



సమ్మక్క గద్ధెకు రానున్నట్లు తెలిపారు. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు. భక్తులు ఎత్తు బంగారం, తలనీలాలు, సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు.

### -మానేరులో నీటితో భక్తులకు ఇక్కట్లు

వేగురుపల్లి, నీరుకుల్ల గ్రామాల మనేరు వాగులో నీటి నిల్వ చేయడంతో జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పలువురు ఆరోపించారు. గత రెండేళ్ల క్రితం జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరకు పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు మానేరు వాగులో నీరు లేకపోవడంతో గుడారాలు వేసుకుని కుటుంబ సభ్యులతో కలిసి రెండు రోజులపాటు ఉండేవారు. గత ప్రభుత్వం మానేరు వాగులో చెక్ డ్యాం నిర్మాణం చేయడంలో ఈ ఏడాది భక్తులు ఉండడానికి స్థలం లేక ఉండడానికి కష్టంగా ఉందని, కమిటీ సభ్యులు ముందస్తుగా ఆలోచనతో ఉండడానికి సౌకర్యం ఏర్పరిస్తే బాగుండునని, పలు గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## వృద్ధుడి ఆత్మహత్య



**మానకొండూర్, ప్రభాతవార్త:** జీవితంపై విరక్తి చెంది వ్యవసాయ బావిలో దూకి వృధ్ధుడు ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన సంఘటన మానకొండూర్ మండల పరిధిలోని చెంజర్ల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చెంజర్ల గ్రామానికి చెందిన పప్పు నరసయ్య(90)అనే వృద్ధుడికి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అసుపత్రులు ఎన్ని తిరిగిన రోగం నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుని మృతిచెందాడు. మృతుని కుమారుడు కనకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు.

## సూరయ్యపల్లి ఈజిఎస్ నిదులు మంజూరి పట్ల మంత్రికి కృతజ్ఞతలు

**మంథని రూరల్ - ప్రభాతవార్త** మండలంలోని సూరయ్యపల్లి గ్రామానికి ఎన్ఆర్‌ఈజిఎస్ నిదులు రూ.39లక్షలు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబుకు మండల యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ఎరుకల సురేష్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. మం త్రి చొరవతో నియోజకవర్గానికి రూ. 33కోట్లు మంథని మండలానికి రూ.7.57కోట్లు సూరయ్యపల్లి గ్రామానికి రూ. 39లక్షల నిదులు మంజూరైయ్యాయని ఆయన తెలిపారు.

# సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

## చందులాల్ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్



*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో ఈనెల 25న నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని తెలంగాణ సోసల్ మీడియా కన్వీనర్ చందులాల్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా బానవత్ చందులాల్ నాయక్ మాట్లాడుతూ సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రాంగణంలో సాగర్ నియోజకవర్గ స్థాయిలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సంత్ సేవాలాల్ శాంతి స్వరూపని, ఆయన చూపిన అడుగు జాడల్లో బంజారాలంతా నడుచుకోవాలని అన్నారు. సేవాలాల్ మహారాజ్ అహింసా సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించచూపారని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జయంతిని నిర్వహించడం హర్షణీయమన్నారు. నాగార్జున సాగర్ కొండ మున్సి పాలిటీలో నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ నిర్వహించే సేవాలాల్ జయంతి వేడుకలను నియోజకవర్గం, మండల గ్రామ స్థాయి గిరిజన నాయకులు, గిరిజన ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో తెలిపారు.

# అనుమానస్పదంగా ఆనారోగ్యంతో వ్యక్తి మృతి

**పెద్దఅడిశర్లపల్లి, పిబ్రవరి21, ప్రభాతవార్త:**



అనుమానస్పదంగా ఆనారోగ్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని నంభాపురం గ్రామంలో బుదవారం నాడు చోటు చేసు కుంది, గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నంభాపురం గ్రామాన్నికి చెందిన రమావత్ భీమా 48సం, గత రెండు మూడు రోజులుగా తీవ్ర ఆనారోగ్యంతో బాదపడుతుంటే అదే గ్రామంలోని ఆర్ఎంపి డాక్టర్ వద్ద చికిత్స చేయించినారు, కానీ బుదవారం నాడు కడుపులో నోప్పి విపరీతంగా రావడంతో హాలియాలోని ఆదిత్య హాస్పిటల్‌కు తీసుకెళ్లారు, అక్కడి డాక్టర్ పరిశీలించి రమావత్ భీమా మార్గమాద్యలోనే చనిపోయినట్లు నిర్ధారించినట్లు బందువులు తెలిపినట్టు పోలీసులు తెలిపారు, మృతున్ని బార్య రమావత్ సైది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గుడిపల్లి ఎస్ఐ డి. నర్సింహులు తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసం శరీర దారుఢ్యాన్ని పెంపొందిస్తాయి

### నల్లగొండలో అట్టహాసంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు

### క్రికెట్ పోటీలను ప్రారంభించిన వరల్డ్ హిందూ లయన్స్ ఫౌండర్, బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా సభ్యులు పెరిక సురేష్

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*



క్రీడలు మానసిక ఉల్లాసం శరీర దారుఢ్యాన్ని పెంపొం దిస్తాయని, గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని వరల్డ్ హిందూ లయన్స్ క్లబ్ ఫౌండర్, బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా సభ్యులు పెరిక సురేష్ అన్నారు. నల్లగొండ పట్టణంలో అట్టహాసంగా క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. మేకల అభినవ స్టేడియంలో తెలంగాణ వరల్డ్ హిందూ లయన్స్ ఆధ్వర్యంలో నల్లగొండ పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు క్రికెట్, సపక్ తక్రా బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడోత్సవాలను వరల్డ్ హిందూ లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా నెంబర్ పెరిక సురేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా పెరిక సురేష్ మీడియాతో మాట్లాడుతూ కేలో ఇండియా, కేలో తెలంగాణ జీతో నల్లగొండ అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ యువత కోసం 38 మండలాల నుంచి 16 క్రికెట్ టీంలో ఈ పోటీల్లో పాల్గొన్నాయన్నారు. క్రీడల్లో కూడా పోటీతత్వం పెంచాలనే లక్ష్యంతో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓబిసి మోర్చా నేషనల్ ప్రసిడెంట్ ఎంపి రాజ్యసభ మెంబర్ పార్లమెంటరీ బోర్డు మెంబర్ డాక్టర్ కె. లక్ష్మణ్ ప్రోత్సహకరం ఉందన్నారు. జిల్లా నుండి 16 టీములు పాల్గొనడం నాకు చాలా అనందంగా ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పిన విధంగా 370 ఎంపి సీట్ల దేశవ్యాప్తంగా సాధిస్తామని 400 సీట్లు కూడా ఎన్‌డిఏ భాగ స్వామ్యంతోని గెలవ బోతు న్నామని తెలియజేశారు. క్రికెట్‌లో గెలుపొందిన మొదటి బహుమతి రూ. 50వేలు, రెండవ బహుమతి రూ. 30వేలు, మూడవ బహుమతి రూ. 10వేలు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి మక్బుల్ అహ్మద్, తెలంగాణ సపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రేమ్‌రాజ్, స్పోర్ట్స్ మేనేజర్ బి. వెంకటేష్, సెపక్ తక్రా జాతీయ క్రీడాకారులు వికేష్ కుమార్, జిల్లా కార్యదర్శి ఎండి జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*



మన మాతృభాష ఎంతో గొప్పదని మన భావాలను మాతృ భాషలో మాత్రమే స్పష్టంగా వ్యక్తం చేస్తామన్నార. మనకు చిన్నతనం నుంచి మాధుర్యాన్ని పంచిన మాతృ భాషను మరువకూడదన్నారు. అదే విధంగా ఇతర భాషలను కూడా నేర్చుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ తమ మాతృ భాషను మాట్లాడుతూ భాష పరిరక్షణకు కృషి చేయాలన్నారు. పిల్లలకు మాతృ భాష గొప్పతనం తెలియజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రన్సిపాల్ రజనీకాంత్, ఏటిపి రమేష్, ధనమ్మ, ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి

## సీడీపీవో పద్మావతి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 21:*



అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్దులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. బుధవారం ప్రాజెక్టు అనుముల పరిధి హాలియాలోని గురుకుల పాఠశాలలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ వారిచే బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో, స్వరక్షడే, డీహెచ్ ఎండబ్ల్యు, బాలిక సాధికారత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా న్యూట్రిషన్ వివరాలు, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలియజేశారు. అదే విధంగా రక్తహీనత రాకుండా రాగిజావలాంటి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అమ్మాయిల అభివృద్ధికి అటంకంగా ఉన్న బాల కార్మికత, హత్యాచారాలు, బాల్య వివాహాలు నిర్లక్ష రాస్యత పై బాలికలకు అవగాహన కల్పించారు. అదే విధంగా బాలికలు రోజు యోగా, ధ్యానం చేయడం వల్ల శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత, చురుకుదనం, ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజ్వల కోఆర్డినేటర్ అనిల్‌కుమార్, అంబర్‌సింగ్, మిథాలీరాజ్, లక్ష్మి, ప్రియాంక, స్నేహ, గురుకుల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 21:*



ఈనెల 25వ తేదీన నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని అల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ బాబురావునాయక్ పిలుపునిచ్చారు. బుధవారం హాలియాలోని అర్అండ్‌బి అతిధి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గం లోని బంజారా సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగు లు, మహిళా నాయకులు, విద్యార్థి నాయకులు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు అంగోతు భగవాన్ నాయక్, సంఘం నియోజకవర్గ అధ్యఉలు ధనావత్ భాస్కం నాయక్, ప్రచార కార్యదర్శి రమావత్ రవినాయక్, కోశాధికారి సక్రునాయక్, సపావత్ పాండునాయక్, మేరావత్ మునినాయక్, సర్దార్‌నాయక్, శంకర్‌నాయక్, నాగేందర్‌నాయక్, ప్రసాద్‌నాయక్, పాండునాయక్, నాగేశ్వర్‌రావు నాయక్, నరేష్‌నాయక్, దత్తునాయక్, మంగ్తానాయక్, బుర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలందించిన డాక్టర్లకు వైద్యరత్నతో సత్కారం

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*



ప్రతి సంవత్సరంలో సమాజంలో ఉత్తమ సేవలు అందిస్తున్న నల్లగొండ జిల్లాలకు చెందిన డాక్టర్లకు వైద్యరత్న బిరుదులతో హైద్రాబాద్ రవీంద్ర భారతిలో మదర్ ఫౌండేషన్ 15వ వార్షికోత్సవం సందర్భంగా శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. నల్లగొండ పట్టణం నుండి ఐఎంఏ నీలగిరి బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి, ఐఎంఏ నీలగిరి బ్రాంచ్ కోశాదికారి డాక్టర్ ప్రవీణ్, ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ విశ్వజ్యోతి, ఐఎంఏ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కీర్తి రెడ్డిలకు వైద్యరత్న బిరుదుతో మహిళా జడ్జ్ నంద, పాండు, శర్మ, డా. ఆశిష్‌చౌహాన్, రాఘవ, మల్లికార్జున్‌లు ఉత్తమ సేవలందించిన డాక్టరును సత్కరించారు. ఈ సందర్భంగా ఐఎంఏ నీలగిరి బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ అనితరాణి మాట్లాడుతూ మదర్ ఫౌండేషన్ ప్రకటించిన వైద్యరత్న బిరుదుతో మరింత బాధ్యతను పెంచిందని సమాజంలో ఇంకా చురుగ్గా సేవలను అందిస్తామన్నారు. వైద్యరత్న బిరుదను ఇచ్చినందుకు మదర్ ఫౌండేషన్‌కు సర్వదా కృతజ్ఞతలు తెలిపారు. వైద్యరత్న అవార్డులు అందుకున్న డాక్టర్లు అందరిని కూడా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్స్ అభినందనలు తెలిపారు.

# అగ్నిప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం

**- బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటాం**

**- బాధితులకు ఇండ్లు నిర్మించి ఇస్తాం - మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. కరీంనగర్‌లోని ఆదర్శనగర్‌లో మంగళవారం అగ్ని ప్రమాదంలో దాదాపు 21 పూరి గుడిసెలు దగ్ధమయ్యాయి. బుధవారం ఘటన స్థలాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరు.. నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని రకాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారంతా రోజువారి కూలి పని చేసుకునే నిరుపేదలేనని పేర్కొన్నారు. ప్రమాదంలో బట్టలు, నిత్యవసర వస్తువులు, సర్టిఫికెట్లు దగ్ధం కావడం దురదృష్టకరమని తెలిపారు. వీరికి తాత్కాలికంగా భోజన వసతి, నివాసం ఉండేందుకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు పార్టీ తరపున కూడా వారికి సామాగ్రి అందిస్తామని చెప్పారు. కొద్ది రోజుల్లో వారికి శాశ్వతంగా కూడా గృహ వసతి కల్పిస్తామని చెప్పారు. రాజీవ్ గాంధీ స్వగృహతో పాటు వేరే చోట వారు నివాసం ఉండేలా చూస్తామని పేర్కొన్నారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కలెక్టర్‌తో పాటు జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా నియోజకవర్గానికి 3500 నుంచి 4000 ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇందులో అగ్ని ప్రమాద బాధతులకు మొదటి ప్రాధాన్యతలో ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. పూరి గుడిసెలతో పాటు ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. జిల్లాలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి త్వరలో జిల్లాలో పర్యటించనున్నారని, ఈ మేరకు అన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి చెప్పారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీవో కే.మహేశ్వర్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ మేచినేని అశోక్‌రావు, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్‌కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై తక్షణమే ఫిర్యాదు చేయాలి

**బాధితుల 2.47,300 రూపాయలు రికవరీ**

**సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**సైబర్ మోసానికి గురి అయితే 1930 లేదా డయల్ 100 కి తక్షణమే కాల్ చేయండి**

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సైబర్ నేరానికి గురైతే తక్షణమే ఫిర్యాదు చేస్తే వారి సొమ్ము రికవరీ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జిల్లాలో గతంలో జగిత్యాల టౌన్, మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన రెండు వేరు వేరు సైబర్ క్రైమ్ నేరాల్లో బాదితులకు 2,47,300/-రికవరీ చేసి ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. ఈ నేరాల్లో మోసపోయామని గ్రాహించిన బాధితులు వెంటనే 1930 కి కాల్ చేసి పోలీస్‌స్టేషన్ సంప్రదించగా కేసు నమోదు చేసి ఆ యొక్క కేసు సైబర్ టీంకు అప్పగించడం జరిగింది. వెంటనే స్పందించిన సైబర్ క్రైమ్ టీం ఆ యొక్క అమౌంట్‌ని బ్యాంక్ హోల్డ్ చేసి బాధితులకు రికవరీ చేసి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎవరైనా నగదును నష్టపోతే వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 లేదా 100 కు చేయవచ్చని లేదా సైబర్ క్రైమ్ వెబ్‌సైట్ ద్వారా పోర్టల్‌లో పిర్యాదు చేయవచ్చని అన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పరిశీలించి, నేరగాళ్లకు ఆ డబ్బులు చెందకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. సైబర్ నేరం చెదనలో కీలక పాత్ర వహించి బాధితులకు డబ్బులను రికవరీ చేయడంలో కీలకపాత్ర పోషించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ డివి రంగారెడ్డి, ఎస్సై జి. దినేష్, సైబర్ క్రైమ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# వంద శాతం పన్నులు వసూలు చేయాలి

**- మార్చి 15లోపు పూర్తి కావాలి - నిబంధనల ప్రకారం పని చేయండి**

**- లేకపోతే చర్యలు తప్పవు - మున్సిపల్ శాఖ సమీక్షలో కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ కార్పొరేషన్‌తో పాటు ఆయా మున్సిపాలిటీల్లో వందశాతం అన్ని రకాల పన్నులను వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో కరీంనగర్ కార్పొరేషన్‌తో పాటు కొత్తపెల్లి, హుజురాబాద్, చొప్పదండి మున్సిపాలిటీల్లోని అన్ని శాఖల అధికారులు సిబ్బందితో పన్నుల వసూళ్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనికి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు సిబ్బంది విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని పేర్కొన్నారు. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. అధికారులు నిబంధనల ప్రకారం పనిచేయాలని, వాటిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఆయా పట్టణాల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వద్దని, ఈ విషయంలో కఠినంగా ఉండాలని పేర్కొన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అనుమతి లేని ఇండ్లకు హౌస్ నెంబర్లు కేటాయించవద్దని, రియల్ ఎస్టేట్ లేఅవుట్లపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడా ఏలాంటి తప్పిదాలు జరగకుండా విధులు నిర్వర్తించాలని, అప్రమత్తంగా ఉంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఆయా పట్టణాల్లో ఇంటి పన్నులు నల్ల బిల్లులు, ట్రేడ్ లైసెన్స్‌ల వివరాలు, అడ్వర్టైజ్మెంట్ల పన్నుల వసూలు ఎంత జరిగింది. లక్ష్యం ఎంత.. అన్ని అంశాలను వివరంగా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నార. తక్కువగా వసూలు అవుతున్న చోట వేగం పెంచాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. పెద్ద మొత్తంలో పన్నుల కట్టని వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట నోటీసులు జారీ చేయాలని పేర్కొన్నారు. ఆయా పట్టణాల్లో మొక్కల సరంక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. పన్నుల వసుళ్ళలో నిర్లక్ష్యంగా ఉండవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసు, డిప్యూటీ కమిషనర్ స్వరూప రాణి, కొత్తపెల్లి, హుజురాబాద్, చొప్పదండి మున్సిపల్ కమీషనుర్లు రమేశ్, సమ్మయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

మొదటి పేజి తురువాయి..




బుధవారం సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3 ప్రాజెక్ట్‌ను డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు. ముందుగా ఓసిపి 3 వ్యూ పాయింట్ ద్వారా పని స్థలాలను పరిశీలించి, ఉత్పత్తి మెరుగుదలకు చేపట్టాల్సిన పనులపై ఏరియా అధికారులకు తగు సూచనలు చేశారు. వారికి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ఏరియాలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం కోసం తీసుకుంటున్న చర్యలను, చేపడుతున్న ప్రణాళికల గురించి వివరించారు. అక్కడ నుంచి వారు ఓసిపి 3 డ్రాగ్‌లైన్ మిషన్ పని తీరును పరిశీలించారు. రాబోయే రోజుల్లో వార్షిక లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వారి వెంట ఏరియా జనరల్ మెనేజరన్ ఎల్‌వి.సూర్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, సర్వే అధికారి నర్సింగ రావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్‌తోపాటు ఇతర అధికారులున్నారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి





**- అదనపు కలెక్టర్ పి.గౌతమీ**

**వేములవాడ, ప్రభాతవార్త:** రాజన్న ఆలయంలో వైభవంగా నిర్వహించనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.గౌతమీ ఆదేశించారు. బుధవారం ఆలయ అధికారులతో కలిసి గుడి చెరువు పార్కింగ్ స్థలం, ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, పటిష్టమైన క్యూలైన్ల నిర్వహణ, భద్రత ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆలయ ఈఈ రాజేష్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు శ్రీరాములు, ఎడ్ల శివ తదితరులున్నారు.

# బూత్ లెవెల్ ఆఫీసర్లతో సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గంలోని బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్ వైజర్లతో ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. సమీక్షలో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, ఫామ్ పెండెన్సీ, షిఫ్టింగ్, బిఎల్‌ఓల ఇంటింటి సర్వే, నూతన ఓటర్ కార్డుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో రామగుండం, అంతర్గాం, పాలకుర్తి తహశీల్దార్ జి.కుమారస్వామి, రాంమోహన్, సురేష్, రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, డిఎంసి మెప్మా రజనీ తదితరులున్నారు. అదేవిధంగా రామగుండం నియోజక వర్గంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులచే తహశీల్దార్ రామగుండం తహశీల్దార్ కార్యాలయంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అధ్యక్షతన సమావేశం చేపట్టారు. కార్యక్రమంలో తహశీల్దార్ జి.కుమారస్వామి, సురేష్, డిప్యూటీ తహశీల్దార్లు ఎం.తిరుపతి, ఎన్.విజయ్ తదితరులున్నారు.

